## 4 వేల మంది కాదు..

ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఇంటెల్ (%×త్వశ్రీ%) తన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. ఈ వారంలో అమెరికా అంతటా 5,000 మందికి పైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఇంటెల్ ధృవీకరించింది. కాగా, ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన సంగతి తెలిసిందే.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


## హరీశ్ ఆరడుగులు పెరిగాడే కానీ...

రాయలసీమను రతనాలసీమ చేస్తాను... బేసిన్లు లేవు, సరిహద్దులు లేవు అని ఆనాడు కేసీఆర్ అనడం వల్లే... ఇవాళ వాళ్లు (ఏపీ) బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ ధ్వజమెత్తారు. ప్రతి ఏటా గోదావరిలో 3 వేల టీఎంసీల వరద ఉంటుందని... ఈ నీటి ఏపీ వాడుకోవచ్చని గతంలో కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు.


సూర్యాపేట | శుక్రవారం | 18-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:120 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### కేసీఆర్ వచ్చి సూచనలు ఇస్తే

# స్వీకరిస్తాం...

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కేసీఆర్ కుటుంబం కడుపు నిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని విమర్శ
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సూచన
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూలై17,(నిజం చెపుతాం) మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని ఆరోపించారు. కేసీఆర్ మొదట అసెంబ్లీకి రావాలని సూచించారు.తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు. బతుకమ్మ చీరలు, కేటీఆర్ కిట్ మినహా పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు రాయడం ఆపేసి, ఒక ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.



## ఇరాక్ షాపింగ్‌మాల్‌లో అగ్ని ప్రమాదం..

### 50 మంది సజీవ దహనం..

జూలై17,(నిజం చెపుతాం) ఇరాక్ అల్-కుత్ నగరంలోని ఒక హైపర్‌మార్కెట్‌లో గత రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 50 మంది మరణించినట్టు వాసిత్ ప్రావిన్స్ గవర్నర్ మొహమ్మద్ అల్-మియాహిని ఉటంకిస్తూ పలు వార్తా సంస్థలు నివేదించాయి. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు.ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్న వీడియోల్లో భవనంలోని ఓ పెద్ద భాగం మంటల్లో చిక్కుకుంది. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. అయితే, ఈ వీడియోను ధ్రువీకరించాల్సి ఉంది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రాథమిక దర్యాప్తు ఫలితాలు రెండు రోజుల్లో వస్తాయని ఇరాన్ ప్రభుత్వ సంస్థ ఐఎన్ఏ తెలిపింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ఎక్కువమంది పిల్లలు ఉన్నట్టు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### బెంగళూరు తొక్కిసలాటకు

# ఆర్సీబీనే కారణం

- ఐపీఎల్ ట్రోఫీని తొలిసారి గెలుచుకున్న సందర్భంగా ఆర్సీబీ విక్టరీ పరేడ్
- పాల్గొనాలంటూ అభిమానులకు ఆహ్వానం
- అదే కొంపముంచిందన్న నివేదిక
- హైకోర్టుకు సమర్పించిన ప్రభుత్వం



జూలై17,(నిజం చెపుతాం) బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తమ తొలి ఐపీఎల్ టైటిల్ విజయాన్ని జరుపుకొనేందుకు నిర్వహించిన విజయోత్సవ పరేడ్ సందర్భంగా ఈ దుర్ఘటన జరిగింది. కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పోలీసుల అనుమతి లేకుండా ఆర్సీబీ ప్రజలను ఆహ్వానించడమే ఈ ఘటనకు ప్రధాన కారణమని ఆరోపించింది.నివేదిక ప్రకారం.. ఆర్సీబీ జూన్ 4 ఉదయం 7:01 గంటలకు సోషల్ మీడియాలో ఉచిత ప్రవేశంతో విధాన సౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు జరిగే విజయోత్సవ పరేడ్‌లో పాల్గొనాలంటూ ఆహ్వానం పోస్ట్ చేసింది.




### ఇద్దరు కీలక నేతలపై

## వేటు వేసిన జగన్

- హిందూపురం నియోజకవర్గంలో నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిలపై వేటు
- వైసీపీలో తొలి నుంచి కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు
- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు



### గుండెపోటుతో స్కూల్‌లో 9 ఏళ్ల

## చిన్నారి మృతి

- రాజస్థాన్‌లోని అజ్మీర్ జిల్లాలో ఘటన
- తరగతి గదిలో పాఠాలు వింటూ అకస్మాత్తుగా కుప్పకూలిన బాలిక
- ఆమెను బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు విఫలం
- గుండెపోటుగా అనుమానిస్తున్న వైద్యులు

జూలై17,(నిజం చెపుతాం) రాజస్థాన్‌లోని అజ్మీర్ జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. 9 ఏళ్ల బాలిక గుండెపోటుతో కన్నుమూసింది. బాలిక తొలుత తరగతి గదిలో స్పృహతప్పి పడిపోయింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. బాలికను బతికించేందుకు వైద్యులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గుండెపోటుతోనే బాలిక మరణించినట్టు వైద్యులు అనుమానిస్తున్నారు.

### వరుసగా 8వ సారి క్లీన్ సిటీగా

## నిలిచిన ఇండోర్

### స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు అందజేత...

- ఢిల్లీలో విజేతలకు అవార్డులను అందజేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబయి మహా నగరం
- స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఏపీలోని ఐదు నగరాలకు చోటు




## రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు..

- సీఎంగా రేవంత్ పేరును ప్రకటించినప్పుడు అందరం కలిసి పని చేయాలని నిర్ణయించామన్న శ్రీధర్ బాబు
- ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన ఉన్న నేత రేవంత్ అని కితాబు
- సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని వెల్లడి




హైదరాబాద్,జూలై17,(నిజం చెపుతాం) తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డిని పార్టీ హైకమాండ్ నిర్ణయించినప్పుడు జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. రేవంత్ పేరును హైకమాండ్ నిర్ణయించినప్పుడు అందరం కలిసి పని చేయాలని, ఆ నాయకుడికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందించాలని ఆలోచించామని చెప్పారు.




### తిరుమలలో ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజీ కేంద్రానికి

## భూమిపూజ

- తిరుమలలో భారీ గ్యాస్ స్టోరేజీ కేంద్రం
- ఐఓసీఎల్-టీటీడీ సంయుక్త నిర్మాణం
- 8.13 కోట్ల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన తిరుమలలో ఐఓసీఎల్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్) గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమి పూజ జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించాం.గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోంది.

### హైకోర్టులో ముఖ్యమంత్రి

## రేవంత్ రెడ్డికి ఊరట

- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు
- సొసైటీ స్థలాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేశారని కేసు
- కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ రెడ్డి పిటిషన్



హైదరాబాద్,జూలై17,(నిజం చెపుతాం) ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. సొసైటీ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారంటూ రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్యపై 2016లో అట్రాసిటీ కేసు నమోదైంది.

### బనకచర్లను తక్షణమే ఆపకపోతే

## న్యాయ పోరాటం చేస్తాం

- తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదన్న కవిత
- గోదావరి జలాలను ఏపీకి రేవంత్, ఉత్తమ్ అప్పజెప్పి వచ్చారని మండిపాటు
- బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే..
- బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు
- ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



# ఇద్దరు కీలక నేతలపై వేటు వేసిన జగన్

వైసీపీ అధినేత జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురంలో ఇద్దరు కీలక నేతలపై వేటు వేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ ఇద్దరు నేతలు హిందూపురం వైసీపీలో తొలి నుంచి కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ ఆవిర్భావ సమయంలో హిందూపురం నియోజకవర్గం తొలి వైసీపీ ఇన్చార్జిగా వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బాలకృష్ణపై నవీన్ నిశ్చల్ పోటీ చేశారు. 2024లో బాలయ్యపై దీపిక పోటీ చేసి ఓడిపోయారు. దీపికకు వేణుగోపాల్ రెడ్డి, నవీన్ నిశ్చల్ మద్దతుగా నిలిచారు. తాజాగా ఓ కార్యక్రమంలో నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ... 2029 ఎన్నికల్లో వైసీపీ టికెట్ తనకే వస్తుందని బహిరంగంగా ప్రకటన చేశారు. ఈ క్రమంలో వైసీపీ ఇన్చార్జిగా ఉన్న దీపిక వీరిద్దరిపై పార్టీ హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. దీంతో, ఇద్దరు కీలక నేతలపై సస్పెన్షన్ వేటు పడింది.

# తిరుమలలో ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమిపూజ

"టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించాం. గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోంది. ఇకపై 30 సంవత్సరాల పాటు ఎల్పీజీ సరఫరాకు టీటీడీ-ఐఓసీఎల్ మధ్య ఒప్పందం కుదిరింది. రూ.8.13 కోట్ల వ్యయంతో 1.86 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్ నిర్మాణాన్ని టీటీడీ-ఐఓసీఎల్ సంయుక్తంగా ఆరు నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించాయి. ఈ గ్యాస్‌ను లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి వినియోగిస్తాం. ఐఓసీఎల్ ఇప్పటికే తిరుమల డంపింగ్ యార్డు వద్ద రూ.12.05 కోట్ల వ్యయంతో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం చేపట్టింది. ప్రతి రోజు వచ్చే 55 టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఓసీఎల్ ప్లాంటుకు తరలించి రోజుకు 1000 కేజీల బయో గ్యాస్‌ను ఉత్పత్తి చేయనున్నారు. కాగా, నూతనంగా నిర్మితమవుతున్న ప్లాంట్‌లో 45 మెట్రిక్ టన్నుల మౌంటెడ్ స్టోరేజ్ వెసల్స్, 1500 కిలోల వేపరైజర్, అగ్నిమాపక యంత్రాంగం, స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్ సెట్, రిమోట్ ఆపరేటింగ్ వాల్వులు, గ్యాస్ లీకేజ్ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సీసీటీవీ, జీఎంఎస్, టీఎఫ్ఎంఎస్, ఐఎల్ఎస్‌డీ వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ శ్రీ సత్య నారాయణ, ఈఈ శ్రీ సుబ్రహ్మణ్యం, డీఈ శ్రీ చంద్రశేఖర్, ఇతర టీటీడీ, ఐఓసీఎల్ అధికారులు పాల్గొన్నారు" అని బీఆర్ నాయుడు వివరించారు.

# వరుసగా 8వ సారి క్లీన్ సిటీగా నిలిచిన ఇండోర్..

దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ సిటీ మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులలో ఇండోర్ వరుసగా ఎనిమిదో ఏడాది భారతదేశంలోని అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవార్డు అందుకుంది. ఇక, రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబయి మహా నగరం నిలిచింది.స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 అవార్డుల విజేతలను మంగళవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అవార్డులను అందజేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన వేడుకల్లో 'స్వచ్ఛ' జాబితాలో నిలిచిన నగరాలకు అవార్డులను ప్రదానం చేశారు.కేంద్రం ప్రకటించిన ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఏపీలోని ఐదు నగరాలకు చోటు దక్కింది. విశాఖపట్నం జాతీయస్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డు దక్కించుకుంది. రాజమండ్రికి రాష్ట్రస్థాయిలో మినిస్టీరియల్ అవార్డు లభించింది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, తిరుపతి, గుంటూరు ఎంపికయ్యాయి.

# గుండెపోటుతో స్కూల్‌లో 9 ఏళ్ల చిన్నారి మృతి

పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం అజ్మీర్ జిల్లాలోని బాదలియా గ్రామంలోని స్కూల్‌లో జరిగిందీ ఘటన. బాధిత బాలిక ఆరో తరగతి చదువుతోంది. పాఠాలు వింటూ ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయింది. స్కూల్ సిబ్బంది వెంటనే ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. బాలిక పల్స్ పడిపోవడం, రక్తపోటు తగ్గడంతో వైద్యులు ఆమెను బతికించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తమ కుమార్తె ఆరోగ్యంగానే ఉందని, ఆమెకు ఎటువంటి సమస్యలు లేవని కుటుంబ సభ్యులు తెలిపారు. బాలిక గుండెపోటుతోనే మరణించినట్టు వైద్యులు అనుమానం వ్యక్తంచేశారు. కచ్చితమైన కారణాన్ని నిర్ధారించేందుకు పోస్టుమార్టం నిర్వహించనున్నట్టు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్కూల్ అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు: శ్రీధర్ బాబు

పార్టీ అధిష్ఠానం నిర్ణయాల మేరకే తామంతా నడుస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి మంచి నాయకుడని, ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉన్నారని చెప్పారు.గత ఏడాదిన్నర కాలంగా రేవంత్ ను దగ్గరగా ఉండి చూస్తున్నామని... ఒక బలమైన, విజనరీ నాయకుడి లక్షణాలు రేవంత్ లో కనిపిస్తున్నాయని కితాబునిచ్చారు. సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని... ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదలతో శ్రమించారని తెలిపారు. దానికి తోడు ఆయన ప్లానింగ్, టైమ్, అవకాశాలు అన్నీ కలిసి వచ్చాయని చెప్పారు. ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత మరొకటి పూర్తి చేసే పనిలో తాము ఉన్నామని తెలిపారు. ఆ లక్ష్య సాధనలో అనేక పాలసీ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

# బనకచర్లను తక్షణమే ఆపకపోతే న్యాయ పోరాటం చేస్తాం

తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రుల సమావేశంలో పండుగ వాతావరణం కనిపించిందని విమర్శించారు. ఈ సమావేశంలో తొలి చర్చ బనకచర్ల అంశంపైనే జరిగిందని... గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏపీకి అప్పజెప్పి వచ్చారని మండిపడ్డారు. టెలిమెట్రీలను ఏర్పాటు చేసే అంశంలో విషయం లేదని... కానీ రేవంత్ రెడ్డి దాన్ని తమ విజయంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. బనకచర్ల వల్ల ఏపీకి కూడా ఉపయోగం లేదని... కేవలం కాంట్రాక్టర్ల కోసమే కుట్రపూరితంతా ఆ ప్రాజెక్టును చేపడుతున్నారని ఆరోపించారు. బనకచర్లను తక్షణమే ఆపకపోతే తెలంగాణ జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# నగదు బదిలీ పథకాన్ని వెంటనే ప్రారంభించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 17(నిజం చెపుతాం) గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెలకు 25 శాతం లబ్ధిదారుని వాట, 75 శాతం ప్రభుత్వ వాటాతో గొర్రెలను కొనుగోలు పథకం అమలు చేసిందని,మునుగోడు ఉప ఎన్నికలలో నగదు బదిలీ పథకంగా మార్చిందని గుర్తు చేస్తూ, నగదు వదిలి పథకాన్ని వెంటనే ప్రారంభించాలని గొర్రెల మేకప్ పెంపొందారుల సంఘం మండల కార్యదర్శి, శ్రీ గోపాలకృష్ణ సంఘం గ్రామ అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన గౌస్ నగర్ గ్రామంలో గొర్రెల కాపరుల మంద వద్ద జిల్లా మహాసభల పోస్టర్ను ఆవిష్కరించి, మాట్లాడారు. రాయగిరిలోని లింగ బసవ గార్డెన్లో 22, 23వ తేదీలలో నిర్వహించే మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. గత ఎనిమిది నెలలుగా పశు వైద్యశాలలకు మందుల సరఫరా నిలిచిపోయిందనీ, రెండో విడత నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని ప్రమాదాలు పకృతి వైపరీత్యాలు రోగాలు కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని,గొర్ల కాపారులకు ఉచిత భీమా10 లక్షల రూపాయలకు ఎక్స్గ్రేషియా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గొర్ల రాములు, పాక యాదయ్య,గొర్ల ఐల్లయ్య,పాక కిష్టయ్య, కొమ్ము భీమయ్య, పాక పర్వతాలు,భూషబోయిన నరేందర్,గొర్ల మహేందర్,పాక శ్రీకాంత్‌పాక రాజు లు పాల్గొన్నారు.

# కుకుడాలా శంకరమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు టై బెల్ట్ బహుకరణ



డిండి జులై 17 నిజంచెపుతాం : డిండి మండల కేంద్రాము నందలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గుండ్లపల్లిలో 200 మంది పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ వాస్తవ్యులు కుకుడాల రాములు వారి సతీమణి జ్ఞాపకార్థం టై బెల్ట్ డొనేట్ బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రదానోపాధ్యాయులు రామరావ్, పాఠశాల ఉపాధ్యాయ బృందము కుకుడాలా రాములు వారికి పాఠశాల పక్షాన ధన్యవాదాలు తెలిపారు

# ఎంపీడీఓ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు స్వామి



వలిగొండ జూలై 17 (నిజం చెపుతాం) మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ జలంధర్ రెడ్డి గురువారం మండలంలోని వెల్వర్తి గ్రామ పంచాయతీని సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఎంపీడీవో జలంధర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో జలంధర్ రెడ్డిని ఉద్దేశించి ఉక్కుర్తి స్వామి మాట్లాడుతూ... మా గ్రామానికి తగిన నిధులు కేటాయిస్తూ మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వీసం నరేందర్, మాజీ వార్డ్ మెంబర్ ఎడవెల్లి మల్లేశం, తక్కల్ల ఐలయ్య, కలుకూరి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన ఎంపీడీఓ



వలిగొండ జూలై 17 (నిజం చెపుతాం) మండలంలోని వెలువర్తి, మొగిలిపాక, కేర్చిపల్లి, పులిగిల్ల, కంచనపల్లి, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి సానిటేషన్, ఉపాధి హామీ పనులు మరియు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పరిశీలన చేసారు. ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ఉపాధి హామీలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం, ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వి.నరేందర్, జె.సైదులు, పి.స్నేహలత, వి.మత్స్యగిరి, బి.పావని, ఎం.సరిత తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన ఉప్పలయ్య




నాగారం జులై 17.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మేడి మల్లేష్ తండ్రి మేడి నర్సయ్య గురువారం మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీ ఆర్ఎస్ నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య. నివాళులర్పించిన వారిలో గుండగాని అమ్మయ్య, యానాల రామ్ రెడ్డి, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్, కూరం వెంకన్న, ఈరేటి అంజి, గ్రామ శాఖ అధ్యక్షులు యల్లయ్య, చిత్తలూరు యాదగిరి, నాగయ్య, తిగుల్ల యాదగిరి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# బాసరలో సీట్ సాధించిన విద్యార్థిని జి.శృతిని

**- అభినందించిన పెంచికల్ దిన్న పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు.**





నేరేడుచర్ల, జూలై 17 /నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె లో పదవ తరగతి పూర్తి చేసిన జి.శృతి రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ, బాసరలో రెండవ జాబితాలో సీటు సాధించింది. ఈ సందర్భంగా గురువారం విద్యార్థిని జి శృతి ని %డ% తల్లిదండ్రులు శోభా, సతీష్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు టి రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, ఎల్గోపయ్య,కె.ఆర్యాంసుందర్రావు, ఎస్ అనిల్ కుమార్, కె.సైదులు, డి ఏసుపాదం, బి లింగయ్య, ఎం.శ్రీనివాసరెడ్డి, అభినందించారు.ని

# కాలువలు ఇలా.. నీరు పారేదెలా



హుజూర్ నగర్ జులై 17 నిజం చెప్పుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణం నుండి పంట పొలాలకు నీటిని తరలించే బూరుగడ్డ మేజర్ కాల్వ పరిస్థితి (టీచర్స్ కాలనీ)అధ్వానంగా తయారైంది. కాలువ మొత్తం కంప చెట్లతో నిండి నీరు ప్రవహించకుండా ఉంది. ఇదిలా ఉంటే గుర్తుతెలియని వ్యక్తులు పంట కాలువ కట్టను పూర్తిగా ధ్వంసం చేశారు. ఫలితంగా రైతులు తమ పంట పొలాలకు వెళ్లే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ముత్యాల బ్రాంచ్ ప్రధాన కాలువ పరిధిలో అనేక మేజర్లు అద్వానంగా ఉన్నాయని రైతులు ఆరోపిస్తు న్నారు. అనేక ప్రాంతాల్లో రైతులకు నీళ్లు అందించే డ్రాపులు, తూములు పూర్తిగా దెబ్బతిన్నట్టు రైతులు పేర్కొంటున్నారు. కాలువలు ఇలా ఉండడంతో ప్రభుత్వం నీరు విడుదల చేసినా కాల్వ చివరి వరకు నీరు అందని పరిస్థితి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు

# సమగ్ర వ్యవసాయ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి

**- రైతాంగానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున రెడ్డి**



నాగారం జులై 17.నిజం చెపుతాంరాష్ట్ర ప్రభుత్వం వానకాల సీజన్ లో రైతాంగాన్ని ఆదుకునేందుకు సమగ్ర వ్యవసాయ ప్రణాళికలను ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వం తక్షణమే సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రణాళికలు రూపొందించుకొని ఏ భూమిలో ఏ పంట పండుతుందో ప్రజలకు ఎంత పంట అవసరమో అంచనా వేసి వాటికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, బ్యాంకు రుణాలు రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం కల్తీ విత్తనాలు, పురుగుల మందుల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే నకిలీ పురుగుల మందులు, విత్తనాలు లేకుండా చూడాలన్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో రైతాంగం ప్రతి సంవత్సరం వడ్డీ వ్యాపారస్తుల దగ్గర డబ్బులు తెచ్చుకొని వ్యవసాయానికి పెట్టుబడి పెడితే సక్రమంగా పంట పండగ పోవడంతో ఆత్మహత్యలకు రైతాంగం పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. రాజకీయ జోక్యం లేకుండా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజల యొక్క ఆదాయం మొత్తం విద్య, వైద్యం, మద్యానికి ఖర్చు అవుతుందన్నారు. దీనితో రోజురోజుకు కొనుగోలు శక్తి తగ్గిపోతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరులుగా చూస్తున్నారని అన్నారు. అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ శక్తుల లాభాల కోసం స్వప్రయోజనాల కోసం చూస్తుందని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప ప్రజా సమస్యలపై చొరవ చూపడం లేదన్నారు. దేశంలో నిరుద్యోగం, అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, నాగారం, అర్వపల్లి మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, వజ్జా శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు సిగ వెంకన్న పాల్గొన్నారు

# విద్యుత్ఘాతంతో దున్నపోతు మృతి



నేరేడుచర్ల, జులై 17(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్యగూడెంలోని చెరువు సమీపంలోని గురువారం పొలాల వద్ద గేదెలను మేపుతుండగా విద్యుత్ ఘాతంతో దున్నపోతు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది .బాధితురాలు రైతు ఉమ్మడి సైదమ్మ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం గేదెలను మేతకు తోలుక పోగా పొలాలలో తెగిపడిన విద్యుత్ వైరు దున్నపోతుకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆమె తెలిపారు. మృతి చెందిన దున్నపోతు విలువ సుమారు90 వేల రూపాయలు ఉంటుందని విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించి తనను ఆదుకోవాలని ఆమె కోరారు.

## 2 వార్డ్ లో నల్ల కలెక్షన్లు ఆన్లైన్ చేయుట అవగాహన కార్యక్రమం



నేరేడుచర్ల, జులై 17(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం 46వ రోజు ప్రొగ్రాం లో భాగంగా తేది: 17.07.2025 గురువారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 02వ వార్డులోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్ ఏరియా యందు డెంగ్యూ %ఏ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించి మురుగు కాల్వలు పూడికలు తీయించటం జరిగినది. 2వ వార్డులోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్ ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. మురుగు కాల్వల వెంట గడ్డి పెరుగకుండా గడ్డి మందు దోమలు పెరుగకుండా దోమల మందు స్ప్రే చేయించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# విషాదంలో ఉన్న కుటుంబానికి మరో షాక్

**- విషాదం ఉన్న ఇంటికి లూటీ చేసిన దుండగులు**



ఇచ్చోడ జులై 17,(నిజంచెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలో అప్పటికే విషాదంలో మునిగి ఉన్న కుటుంబానికి సంఘటన తీవ్రంగా కలచివేసింది. కుటుంబ యజమాని ఆత్మహత్య చేసుకోవడంతో అతని అంతక్రియల కోసం కుటుంబం మొత్తం ఘన్పూర్ స్వగ్రామంకు వెళ్లగా ఇచ్చోడ లో తాళం వేసి ఉన్న మృతిని ఇంట్లో అదే అదునుగా దొంగలు పడ్డ ఘటన కలకాలం రేపింది. అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న జాదవ్ దేవదాస్ రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో ఆయన అంతక్రియల కోసమై మృత్యుని స్వగ్రామమైన సోనాల మండలంలోని ఘనపూర్ గ్రామానికి కుటుంబ సభ్యులందరూ, ఇచ్చోడ లో ఉన్న ఇంటికి తాళం వేసి ఉన్నట్లు గమనించిన దుండగులు తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న 20 తులాల వెండి, ఒక తులం బంగారం, పదివేల నగదు చోరీకి గురైనట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సైని సన్మానించిన భాజపా నాయకుల



నేరడిగోండ జులై 17,(నిజం చెపుతాం న్యూస్) నేరడిగొండ మండల కేంద్రానికి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఛార్జ్ తీసుకున్న ఇమ్రాన్ గారిని గురువారం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ , జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు గట్టు నారాయణ , జిల్లా సీనియర్ నాయకులు గాదె శంకర్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు చేట్ పేళ్ళి వేంకటేష్, మాజీ ఎంపిటిసిలు అడెపు రమేష్, కృష్ణ, మాజీ సర్పంచ్, కోట్నక్ కోటేష్ ,సినీయర్ నాయకులు రాజేందర్ రెడ్డి,బాక్రె శేఖర్,ఎరు రాజేశ్వర్, భీం రావ్,సాబ్లే ఉత్తమ్ సింగ్,రజీంత్, మెరుగు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీపీ సుభాష్ పాటిల్ మరణం తీరని లోటు

**- భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించి కన్నీటి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



ఇచ్చొడ జులై 17,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండలంలోని ధర్మపురి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇచ్చొడ మండల మొట్ట మొదటి ఎంపీపీ గా గెలిచిన డుక్రే సుభాష్ పాటిల్ గారు అనారోగ్యంతో నిన్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు హైదరాబాద్ నుంచి హుటాహుటిన ధర్మపురి గ్రామంలో జరిగిన వారి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ సుభాష్ పాటిల్ గారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఇచ్చొడ మండల ఏర్పాటు తర్వాత మొట్ట మొదటి ఎంపీపీగా సుభాష్ పాటిల్ ప్రజలకు సేవలు అందించారన్నారు. స్వర్గలోకంలో ఆయన ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన లక్ష్మణ్ కుటుంబానికి 93,500 రూపాయల ఆర్థిక సహాయం అందించిన గల్ఫ్ కార్మికులు





జన్నారం,జులై 17,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి గ్రామంలో ఈనెల 13న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన చొప్పదండి లక్ష్మణ్ కుటుంబానికి 93,500 రూపాయల ఆర్థిక సహాయం అందించిన గల్ఫ్ కార్మికులు.వివరాల్లోకి వెళితే ఇంధన్ పల్లి గ్రామానికి చెందిన చొప్పదండి లక్ష్మణ్ ఉపాధి నిమిత్తం ఇరాక్ లోని ఎర్బిల్ పెప్సీ కంపెనీలో పని చేయడానికి వెళ్ళాడు.అక్కడ 2 సంవత్సరాలు తోటి కార్మికులతో కలిసి పని చేసాడు.గత 2 నెలల క్రితం వివాహం చేసుకుందామని ఇంటికి రావడం జరిగింది.అతనికి బెల్లాల్ కి చెందిన అమ్మాయితో ఈనెల 18న వివాహం నిశ్చయమైంది.వారి బంధువులకు పెళ్లి కార్డులు పంచడానికి నిర్మల్ బయల్దేరాడు.ఖానాపూర్ మండలం తర్లపాడ్ వద్ద ప్రమాదవశాత్తు డివైడర్ ని గుద్దుకొని అక్కడిక్కడే మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ఇరాక్ లోని ఎర్బిల్ పెప్సీ కంపెనీలో పని చేసిన తోటి గల్ఫ్ కార్మికులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 93,500 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మల్లేష్,సాయిలు,రాకేష్,రాజేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి మాజీ ఎంపీ సోయం బాపురావు



ఇచ్చోడ జులై 17.(నిజం చెపుతాం న్యూస్) అదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు, గిరిజన నేతరులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్ ని మాజీ ఎంపీ సోయం బాపూరావు కోరారు. హైదరాబాద్ లో డైరెక్టర్ రవీందర్ నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు. సోయం బాపూరావు వర్షాకాలం నేపథ్యంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు చేస్తామన్నారని మాజీ ఎంపీ సోయం బాపురావు చెప్పారు.

# స్వర్ణ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 17 (నిజం చెపుతాంసారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముందుగా ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. రైతులు పంట పొలాలకు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ. 32 లక్షలతో లైటింగ్ ఏర్పాటుకు భూమి పూజ.స్వర్ణ ప్రాజెక్ట్ పై రూ. 32 లక్షలతో లైటింగ్ ఏర్పాటుకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మండలంలోని స్వర్ణ గ్రామంలో రూ. 20 లక్షలతో నూతన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు.హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం పూర్తి అయితే గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు కొంత మేర ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, మెడిసెమ్మ రాజు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుణాల వేగం పెంచాలి...



తలమడుగు జులై 18 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : అన్ని రకాల రుణాల ను పెండింగ్ లేకుండా రికవరీ చెయ్యాలని డి ఆర్ డి ఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నారు గురువారం వసుంధర మండల సమాఖ్య కార్యాలయానికి సందర్శించారు రుణాల వార్షిక ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు ఇప్పటి వరకు ఇచ్చిన రుణాల గురించి ఏపీఎం శేకర్ ను అడిగి తెలుసుకున్నారు అవసరం అయినా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించాలని తీసుకున్న రుణం వారి జీవనోత్పత్తి కి ఆసరా ఉండే విధంగా చూడాలని తెలిపారు సంఘాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని అదే విధంగా ఓపెన్ పదవ తరగతి ఇంటర్ ప్రవేశల గురించి మహిళా సంఘాల ద్వారా విస్తృత ప్రచారం చెయ్యాలని అర్హత గల సభ్యులకు తెలియజేయ్యాలని వీలైనంత ఎక్కువ ప్రవేశలు చేసే విధంగా చూడాలని తెలిపారు ఏక రూప దుస్తుల అన్ని పాఠశాలలకు తొందరగా చేరేలా చూడాలని వాటి గురించి వివరాలు అడుగి తెలుసుకున్నారు

# కేజీవీల్స్ రోడ్లపై నడిపితే చట్టరీత్యా చర్యలు

**- సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 17 (నిజం చెపుతాం) గురువారం దాని గ్రామంలో (కేజీ వీల్స్ ) ట్రాక్టర్ల ను ఒక చోటి నుండి ఇంకొక చోటికి తరలించడానికి ఒక ట్రాలి ప్రత్యేక వాహనాన్ని జామ్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ వారు ఏర్పాటు చేసుకోవడం జరిగింది గురువారం సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ అట్టి వాహనాన్ని ప్రారంభించి, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణం చేపడుతుందని కానీ వాటి పైన దమ్ము కేజీవీల్స్ చక్రాలు నడపడం వల్ల బిటి రోడ్లు సంవత్సర కాలంలోనే అద్వానంగా మారుతున్నాయని అన్నారు. ఇలా ఇష్టరీత్యా బండ్లు నడిపే వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలపడం జరిగింది.. ఒక మంచి ఆలోచనతో ప్రత్యేక వాహనం తయారు చేయించిన జామ్ ట్రాక్టర్ యూనియన్ వారిని అభినందిస్తూ, యూనియన్ అధ్యక్షుడు తుల రమణ ని శాలువతో సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో జామ్ రైతులు, గ్రామ

# సమన్వయంతో సమస్యల పరిష్కారమే లక్ష్యం



**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 17 (నిజం చెపుతాం)జిల్లా అభివృద్ధిలో కీలక అంశాలపై శాఖల మధ్య సమన్వయం అవసరమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, నకిలీ విత్తనాల అమ్మకాలు, స్కానింగ్ కేంద్రాల తనిఖీలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విత్తన దుకాణాల్లో నిరంతరం తనిఖీలు జరపాలని, రైతులకు నష్టం జరగకుండా తక్షణ స్పందనతో వ్యవహరించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా ఇప్పటివరకు 32 బాల కార్మికులు గుర్తించగా, 19 కేసులు నమోదయ్యాయని చెప్పారు. చిన్నారులను ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్చాలని, యజమానులపై కేసులు నమోదు చేసి వ్యాపార లైసెన్సులు రద్దు చేయాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది 12 బాల్యవివాహాలు అడ్డుకున్నామని తెలిపారు. పాఠశాలల్లోని 72,876 విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించామని చెప్పారు. పీసీ-పీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌ఎంపీల చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేసేవారిపై కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలులో ఇప్పటివరకు 51 కేసులు నమోదవగా, 39 కేసులకు పరిహారం చెల్లించామని, 12 కేసులు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఇప్పటివరకు 73 కేసులు నమోదు కాగా, 145 మంది అరెస్టయ్యారని, 525 కేజీల 305 గ్రాముల గంజా సీజ్ చేశామని వెల్లడించారు. స్కూల్, కాలేజీల సమీపంలోని 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్లు విక్రయించడాన్ని నిషేధించనున్నట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, రోడ్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా నిరోధించేందుకు ఎన్ ఎచ్ ఏ ఐ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కడ్తాల్, సోన్ గ్రామస్తులు, ఇతర గ్రామాల పరిధిలోని నేషనల్ హైవే రూట్లపై ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే వేగ నియంత్రణ సూచికలు, హెచ్చరిక బోర్డులు, స్లో డౌన్ జోన్‌లను ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు కూడా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బిక్షాటన నిర్మూలన, ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్యవివాహాల నియంత్రణలో సంక్షేమ, పోలీసు శాఖల మధ్య సమన్వయం కొనసాగుతుందన్నారు. చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణకు తనిఖీలను తీవ్రతరం చేశామని, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు ఈ సమావేశంలో డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి రాధిక, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అలంకార ప్రాయంగా సీసీ కెమెరాలు

**- నేరాలు జరిగిన సమయం లోనే గుర్తు కు వస్తున్నా సీసీ కెమెరాల విషయం**
**- కొన్ని గ్రామాల్లో మున్నాళ్ళ ముచ్చటగానే నిర్వహన**
**- ఇప్పటికైనా దృష్టి పెట్టాలని పలువురి కోరిక**

తలమడుగు జులై 17 ( నిజం చెపుతాం ప్రతినిధి) : కొన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అలంకార ప్రాయంగా ఉన్నాయి ఏర్పాటు చేసిన కెమెరాల్లో చాలా వరకు కెమెరాలు పని చేయటం లేదు కెమెరాలకు సంబదించిన వైర్లు తెగిపోయి స్తంభాలకు వేలాడుతూ దర్శనమిస్తున్నాయి ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎక్కడ నుండి ఏ ఆపద సంభావిస్తుందో ఎవరూ ఊహించలేరు కానీ ప్రతీ క్షణాన్ని వీడియో రూపంలో నిక్షిప్తం చేసేలా ఏర్పాట్లు ఉంటే ఏ సమస్య అయినా ఏ ప్రమాదం అయినా విశ్లేషించడం సులువు ముఖ్యంగా నేర సంఘటనలు రోడ్డు ప్రమాదాలు అనుకోని సంఘటనలు చోటు చేసుకున్న సమయాల్లో వాటి తీరును పోలీసు విచారణకు వీడియో రికార్డులు ఫుటేజీలు ఎంతో ఉపయోగపడుతాయి ఇది చాలా సందర్భాల్లో నిరూపితం అయ్యింది అందుకే పోలీసు శాఖ ప్రభుత్వం సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది పల్లెలు పట్టణం అనే తేడా లేకుండా రోడ్ల వెంట ప్రధాన విధుల లలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ కార్యాలయాల్లో ఈ కాలంలో సీసీ కెమెరాలు వాడకం సాధారణం అయింది అతి ముఖ్యం కూడా అయ్యింది

**ఈ చిత్రం తలమడుగు మండల కేంద్రం లోనిదీ.**

ప్రధాన రహదారి వెంట ఉన్న ఈ సీసీ కెమెరాలు వైర్లు తెగిపోయి పని చెయ్యడం లేదు సీసీ కెమెరా లు బిగించి కొద్దీ కాలం వాటి నిర్వహన చూశారు కానీ ప్రస్తుతం వాటి నిర్వహణ పై పట్టించుకునే నాథుడు లేదు నిర్వహన లేక సీసీ కెమెరాలు స్తంభాల మీద మూలనపడ్డాయి ముఖ్యంగా వాటి నిర్వహణను ఎవ్వరు పట్టించుకోలేక ఈ పరిస్థితి దాపురించింది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు చౌరస్తాలు రద్దీ ప్రదేశాల్లో రోడ్ల పై విరివిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటి నిర్వణను వదిలి వెయ్యడం తో అనుకోని సంఘటనలు లేదా పెద్ద ప్రమాదాలు నేరాలు జరిగితే అప్పుడు పరిస్థితి ఏంటి అనే ప్రశ్నలు పుట్టుకోస్తున్నాయి



### రాధికా. ఎస్సై తలమడుగు



మా పోలీస్ శాఖ తరపున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలుపుతున్నాం సీసీ కెమెరాలను ఏర్పాటును అన్ని గ్రామాల్లో అందరూ ప్రోత్సహించాలీ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం ఇప్పటికే సీసీ కెమెరా లు కలిగి ఉన్న గ్రామాల్లో ఇప్పటికైనా వాటి సక్రమంగా నిర్వహించేలా చూడాలి అలాగే ఇంకా కెమెరా లు అవసరం గల గ్రామాల్లో ప్రధాన కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చెసుకోవాలి ప్రస్తుతం ఉన్న కాలం లో ఇది అత్యంత అవసరం అవశ్యకం సీసీ కెమెరాల పై గ్రామాల్లోని గ్రామ పెద్దలు గ్రామ అభివృద్ధి కమిటీలు యువత ప్రత్యేకంగా శ్రద్ద చూపాలి




### మామిడి అశోక్

మండల కేంద్రానికి అటు జిల్లా కేంద్రం నుండి ఇటు గిరిజన గ్రామల నుండి నిత్యం వందలాది మంది ఎదో ఒక పని మీద వస్తుంటారు ఎప్పుడు ఏం జరుగుతుందొ ఎలా జరుగుతుందో ఎవ్వరు చెప్పాలేము ఊహించలేం అందువల్ల ముందు జాగ్రత్తగా సీసీ కెమెరాలు ఉంటే బాగుటుంది అసంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉండదు డబ్బులు వెచ్చించి వృధా గా ఉండే బదులు వాటికి అవసరం అయినా మరమ్మతులు చేసి ఇకనైనా గ్రామం లో ఉన్న సీసీ కెమెరాలను వినియోగం లోకి తెస్తే చాలా బాగుటుంది ఇప్పటికైనా వీటి పైన దృష్టి వినియోగం లోకి తెస్తే బాగుటుంది

# షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా అరెస్ట్..

**- కూలీగా పని చేస్తూ దొంగతనాల వైపు అడుగులు..**
**- మూడు రోజులలో కేసును చేదించిన నిర్మల్ జిల్లా పోలీస్**
**- నిర్మల్ జిల్లా ఎస్పి జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 17(నిజం చెపుతాం) గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో కేసు యొక్క ముఖ్య విషయం, మహారాష్ట్రలోని ఉమ్రికి చెందిన ముగ్గురు బంధువులు..రాజు సింగ్ మోహన్ సింగ్ భవారి,సేవక్ సింగ్ రఘుబీర్ సింగ్,సుర్దీప్ సింగ్ జూనివీరు మద్యానికి, జల్సాలకు బానిసలుగా మారి, కూలీగా పనిచేస్తూ వచ్చిన డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ ముగ్గురు కలిసి రూపొందించిన పథకం ప్రకారం, 12.07.2025 రాత్రి 09:00 గంటల సమయంలో, ఎమ్ హెచ్ 26 బి ఆర్ 9554 నంబరు గల మోటార్ సైకిల్ పై ఉమ్రి నుండి భైంసా మీదుగా నిర్మల్ వస్తూ, కొండాపూర్ బ్రిడ్జి నుంచి కనకాపూర్ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ పెట్రోల్ బంక్ సమీపంలోని ఇంటి ముందు నిలుపుదల చేయబడిన టీఎస్-18-7614 నంబరు గల బైక్‌ను దొంగిలించి, అదే గ్రామంలో ఉన్న బస్‌స్టాండ్ ఏరియాలోని ఓ గోల్డ్ షాప్ కు వెళ్లి, తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి, షట్టర్‌ను పైకి లేపి షాప్‌లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం చేశారు.అదే రాత్రి ఉమ్రికి తిరిగి వెళు న్న సమయంలో, మార్గమధ్యలో కుంటాల మండలం, కల్లూరు గ్రామం బస్‌స్టాండ్ సమీపంలో బైక్‌ను ఆపి, అక్కడి రెండు షాపుల తాళాలను ఇనుప రాడ్‌తో పగులగొట్టి, ఒక్క షాప్‌లో రూ.1,000, మరొక షాప్‌లో రూ.1,500 నగదును దొంగతనం చేశారు. అనంతరం ఉమ్రికి తిరిగి వెళ్లిపోయారు. ఈ వరుస దొంగతనాల నేపథ్యంలో, నిందితులను త్వరగా



పట్టుకోవాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు, సొన్ సీఐ బి గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. తేది 17.07.2025 న, నిందితులు నిర్మల్ గాంధీ చౌక్ వద్ద దొంగతనమైన ఆభరణాలను విక్రయించడానికి వచ్చిన సమాచారంతో అప్రమత్తమైన ప్రత్యేక బృందం వారిని అదుపులోకి తీసుకుంది. పారిపోవడానికి ప్రయత్నించినప్పటికీ, పోలీసులు చాలా చాకచక్యంగా,రాజు సింగ్, సేవక్ సింగ్, సుర్దీప్ సింగ్ లను అరెస్ట్ చేశారు.

**నిందితుల నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు:**

2.7 కిలోలు వెండి,17 గ్రాముల బంగారం, 2500 నగదు ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.వీటితో పాటు దొంగతనానికి ఉపయోగించిన మరో మోటార్ సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.వారు షట్టర్ లిఫ్ట్ చేయడానికి వాడిన రాడ్డును గుర్తుతెలియని ప్రదేశంలో పడవేసినారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ఈ దొంగతనం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును కేవలం మూడు రోజుల్లో ఛేదించి నిందితులను పట్టుకోవటం జరిగింది. జిల్లా పోలీసులు ప్రజల రక్షణ కోసం కట్టుబడి ఉన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలుంటే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు న్యాయం చేస్తూ, నేరాలపై కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రజల సహకారం ఎంతో అవసరం. ఏవైనా అనుమానాస్పద చట్టవిరుద్ధ కార్యకలాపాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కేసు ఛేదన లో సిసి కామెరాలు ముఖ్య పాత్రను పోషించాయి కనుక అంధరు కూడా సిసి కామెరాలను అమార్చుకోవాలని జిల్లా ఎస్పి సూచించారు .ఈ కేసు చేదనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నూటికి నూరు శాతం రికవరీ చేసిన అధికారులైన. సీఐ బి గోవర్ధన్ రెడ్డి,లక్ష్మణ్ చందా ఎస్సై జి శ్రీనివాస్, పి సి ఆర్ ఎస్ఐ ప్రదీప్ కుమార్,మామడ ఎస్సై జి.అశోక్, సిబ్బంది సందీప్, ప్రమోద్, జగన్ సింగ్, తిరుపతి, సుబాష్, సతీష్ రెడ్డి, సంతోష్, కిరణ్, గణేష్, వినోద్ లను నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

# ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 17 (నిజం చెపుతాం)జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా జిల్లాకి 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకి నీటి వసతి ఉన్న రైతులను గుర్తించి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులను ఉపాధిహామిలో అర్హులైన రైతులను గుర్తించి పామ్ ఆయిల్ పంటపై అవగాహనా కల్పించాలని సూచించారు. భారతదేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, తదనుగుణంగా రైతులు అధునాతన పంటలను సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం తో పాటు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది అన్నారు. ఆయిల్ పామ్ పంటకు అనుబంధంగా ఇతర పంటలను కూడా పండించవచ్చునని అన్నారు. ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడి, తక్కువ ఎరువులు, తక్కువ కూలీలు అవసరమవ్వడమే కాకుండా, చీడపీడల ముప్పు కూడా తక్కువగా ఉండి, లాభాలు కూడా అధికంగానే ఉంటాయన్నారు. పంట ప్రారంభం నుంచి మూడు సంవత్సరాల పంట నిర్వహణకు అవసరమయ్యే అన్ని అంశాలలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. అధికారులంతా మండలాల వారీగా రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆదేశించారు. రైతులకు ఆయిల్




పామ్ పంటల సాగు పై ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించే కార్యక్రమం చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు సహకారం అందివ్వాలని తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఏనకే మురి గ్రామంలో పశువైద్య శిబిరం

**- పశువులలో చర్మ వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమాచారం తెలుపాలి కంగ్టి మండల పశు వైద్య అధికారి డా. ముస్తాక్.**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతి నిది జులై 17(నిజం చెపుతాం ) కంగ్టి మండల పరిధిలోని ఎన్కే మురి గ్రామం లో గురువారం నాడున జిల్లా పశు సంవర్ధక శాఖ మరియు పశు ఘణాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశువులలో వస్తున చర్మ వ్యాధి నివారణకు. మరియు. జబ్బ వాపు. గొంతు వాపు నివారణకు టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్యాదికారి డా ముస్తాక్ అన్నారు. మరియు మండలం లోని పశు రైతులు తమ పశువుల లో గనక చర్మ వ్యాధి లక్షణాలు కనిపిస్తే కంగ్టి పశువైద్య శాలలో సమాచారం ఇస్తే ఆ గ్రామం లో వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అలాగే ఏదయినా పశువు వ్యాది బారిన



పడితే 1962 కు గాని స్థానిక గోపాల మిత్రకు సమాచారం తెలిపి చికిత్స చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ ఏ తుక్కా రెడ్డి గోపాల మిత్రలు రాజేందర్ రావ్. సుమంత్ పాల్గొన్నారు.

# బెజ్జం యాదగిరి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం

**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 17 (నిజం చెపుతాం)రామంతాపూర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బెజ్జం యాదగిరి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. యాదగిరి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బెజ్జం యాదగిరి గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, రఫిక్,శ్రీకాంత్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి యాదగిరి పార్థివదేహానికి నివాళులు



అర్పించారు. యాదగిరి కుటుంబాన్ని ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# బిటీ రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి...





జనగాం జిల్లా (ఘనపూర్ స్టేషన్ నియోజక వర్గం) జూలై 17 (నిజం చెపుతాం):లింగాల ఘనపూర్ మండలం జీడికల్ నుండి జనగామ వరకు 8కోట్లతో నిర్మించనున్న బిటీ రోడ్డుకు మర్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అంతకుముందు జీడికల్ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనలు అందజేశారు. అలాగే అశ్వరావుపల్లి కుడి ప్రధాన కాలువలోని 20 ఎల్ కాలువ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గారు పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే నవంబర్ లో జరిగే శ్రీరామ నవమి శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవం వరకు జనగామ నుండి జీడికల్ వరకు బిటీ రోడ్డు పూర్తి చేసి రాముల వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని తెలిపారు. మూడు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయాలనీ సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా రానున్న పది రోజులలో సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. జీడికల్ గ్రామానికి 30లక్షల సిసి రోడ్లు, ఎస్సి కాలనిలో 40లక్షల సిసి రోడ్లు మంజూరు ఇచ్చానని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేసుకున్నామని, ఎంపీ నిధులతో దేవాలయం వద్ద సిసి రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. రానున్న రోజులలో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ పాలక మండలి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత సమాజం నిర్మిద్దాం: ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17, (నిజం చెపుతాం):- భవిష్యతు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దామని అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక సారంగాపూర్ అర్బన్ పార్కులో అటవీశాఖ నిర్వహించిన 76వ వన మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతిని వివరించారు. మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకమని ఆయన పేర్కొన్నారు.



# అమ్మ పేరు మీద మొక్కను నాటాలి...

**- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17 (నిజం చెపుతాం):-ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటి, దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. నిజామాబాద్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడుతాయన్నారు. చెట్లు విడుదల చేసే ఆక్సిజన్ వల్ల ఎటువంటి వ్యాధులు దరిచేరవన్నారు.



# ఫీజు రీయింబర్స్మెంట్లు వెంటనే చెల్లించాలి'

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17 (నిజం చెపుతాం):- బీసీ విద్యార్థులకు పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కోర్సుల్లో పూర్తిగా ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన నిజామాబాద్లో మీడియాతో మాట్లాడారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్లు వెంటనే చెల్లించాలన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో షరతులు విధించడం దారుణమన్నారు.




# టీజీఓస్ బోనాల కార్యక్రమంలో బోనమెత్తిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్.





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17 (నిజం చెపుతాం): నిజామాబాద్ పట్టణంలో టీజీఓస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవ కార్యక్రమం ఓల్డ్ కలెక్టరేట్ ప్రాంగణంలో ఆద్యంతం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా గౌరవనీయ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి బోనం సమర్పించారు.ఆనవాయితీగా ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ తెలంగాణ బోనాలు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంపదను ప్రతిబింబిస్తాయని పోలీస్ కమిషనర్ అన్నారు. బోనాలు అనేవి అమ్మవారికి ఇచ్చే పవిత్ర నైవేద్య స్వరూపమని, ఈ పండుగ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "అమ్మవారి ఆశీస్సులతో మన సమాజం శాంతి, సమృద్ధి పథంలో నడవాలి అని. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టీజీఓస్ సభ్యులు, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తిని చాటారు.ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు జీవితాంతం గుర్తుండిపోయేలా నిలిచింది అని, టీజీఓస్ సంస్థ నిరంతరం ఇలాగే మన సంస్కృతిని పరిరక్షిస్తూ ముందుకు సాగాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# స్కూల్ విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ





**- పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి**
**- బిజెపి సీనియర్ నాయకులు కొల్లు బాలరాజు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 17 ( నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొల్లు బాల్ రాజ్ కురుమ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్లోని సరస్వతి శిశుమందిర్లో విద్యార్థుల నడుమ తన జన్మదిన జరుపుకున్నారు, అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి చదువుతున్న పిల్లలకు ఉచ్చిత కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు అందజేయడం జరిగింది. విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులలో దైవభక్తి దేశభక్తిని నింపే గొప్ప ప్రయత్నాన్ని చేస్తున్న ఉపాధ్యాయుల విశేషమైన సేవలను కొనియాడారు అనంతరం వారి నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పారిశుద్ధ కార్మికుల కుటుంబాలను సన్మానిస్తూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని పేర్కొన్నారు ఆరోగ్య పారిశుద్ధ్య పరిరక్షణలో నిత్యం సేవలందిస్తున్నారని పారిశుద్ధ్య కార్మికులను ప్రతి ఒక్కరు గౌరవించాలని వారి అభివృద్ధికి సహకరించాలని అన్నారు,

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు- పోలీసుల ప్రత్యేక చర్య

జగిత్యాల, జూలై 17 (నిజం చెపుతాం).జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ''సురక్షిత ప్రయాణం'' అనే కార్యక్రమ%శీ% లో బాగంగా జగిత్యాల పట్టణం లోని నటరాజ్ థియేటర్ రోడ్డు ను%శీ%డి వాహనాలు వచ్చి నేషనల్ హైవే ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మరయు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ చర్య వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి




ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడం లో కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు

# నాచారం డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు

**- రూ. 30లక్షలతో చేపట్టనున్న పనులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 17 (నిజం చెపుతాం)నాచారం డివిజన్కు నిధులు మంజూరు అయ్యాయి. నాచారం డివిజన్లోని కార్తికేయ నగర్ కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.33 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి మందుముల పరమేశ్వర్రెడ్డి, మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్కు నిధులను మంజూరుకు సహకరించిన పరమేశ్వర్రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు. నాచారం డివిజన్లోని శుభం క్లాసిక్ అపార్టుమెంట్,కార్తికేయ నగర్ లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు అయ్యాయి కార్తికేయ నగర్ కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన



పత్రాలను పరమేశ్వర్రెడ్డి, అందచేశారు. ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి ఎల్ వీ రావు రిత్విక్ శర్మ దివ్య కాంచన శామ్ సుందర్,వీర రెడ్డి,ఎల్ వి ప్రసాద్,శాస్త్రి కనకయ్య శరత్ ప్రమిత్,కిషోర్,రమణ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల అర్బన్ మున్సిపాలిటీ పరిధిలో డ్రైవ్ క్లీనింగ్ శానిటేషన్ లో భాగంగా విస్తృతంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

జగిత్యాల, జూలై 17 (నిజం చెపుతాం).గురువారం రోజున జగిత్యాల అర్బన్ లో ఎల్ ఎల్ గార్డెన్ వెనకాల 27వ వార్డు నాలా సమస్యల గురించి పరిశీలించారు వాటర్ సరిగా వెళ్తుందా లేదా . ఇల్లీగల్ అక్రమ కట్టడాలు ఉన్నట్లయితే కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయాలి నీటిపారుదల శాఖకు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు.ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర మేజర్ జంక్షన్ నాల లు ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలి సూచించారు ధరూర్ కెనాల్ దగ్గర రోడ్ ప్రమోషన్ అయిన దానిని పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్ చింతకుంట చెరువు వాటర్ బయటకు వెళ్ళుట కొరకు నాలా లు మరియు రాజీవ్ చౌరస్తా కూడలిలో పరిశీలించారు డ్రైనేజీ లలో చెట్లు ముళ్ళ పొదలు.వేస్టేజ్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ గా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారుజగిత్యాల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ, డ్రెయిన్‌లు, వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.రామాలయం పక్కన ఉన్న ప్రభుత్వభూములు (18వ వార్డు) పెద్ద నాలా, కాలువ వద్ద (1వ వార్డు), శంకులపల్లి (14వ వార్డు), సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్‌లు, వాగులు, కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లాకలెక్టర్ సూచించారు.ఈ



కార్యక్రమాలను డ్రైవ్ మోడ్‌లో తీసుకోవాలని, మునిసిపల్, నీటిపారుదల, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు. ప్రైవేట్ భూముల యజమానులు తమ భూముల్లోని ముల్ల చెట్ల పొదలు తొలగించకపోతే, జరిమానాలు విధించి, ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ గారు సూచించారు.ఈ పనుల్లో అధికారులు అత్యంత చురుకుగా పాల్గొనాలని, ప్రజలకు కనిపించేలా పర్యావరణ పరిశుభ్రత కనిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల్ రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాలమున్సిపల్ కమిషనర్ స్పందన, నీటిపారుదల శాఖ ఖాన్ జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియు.సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీనాయకులు రత్నం రమాకాంత్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

భద్రాచలం జులై 17 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రత్నం రమాకాంత్,పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళలు అధ్వర్యంలో రత్నం రమాకాంత్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయికేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మరియు మండల సీనియర్ నాయకులు,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో ఆదివాసుల రాస్తారోకో:

### - సింగరేణిపై గర్జించిన గిరిజన స్వరం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు, జూలై 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం గురువారం ఉదయం అరుదైన సంఘటనకు వేదికగా మారింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక గిరిజనులు సురక్ష బస్టాండ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి, 'సింగరేణి డౌన్ డౌన్' నినాదాలతో ఆ ప్రాంతాన్ని హెూరెత్తించారు.ప్రధాన డిమాండ్లు:ఈ నిరసనలో ఆదివాసీ లు ముందుంచిన ప్రధాన డిమాండ్లు క్రింది విధంగా ఉన్నాయి: 1. సింగరేణి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి భూముల నుండి నిర్వాసితులైన గిరిజనులకు ప్రతి ఎకరాకు ₹50 లక్షల నష్టపరిహారం, ఆర్ ఎన్ ఆర్ ప్యాకేజ్ తో పాటు ఇంటికో ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 2. అక్రమ గిరిజనేతర కబ్జాల రద్దు 3-2-1970 తర్వాత ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు ఆక్రమించిన భూములపై నిర్మించిన అన్ని నివాసాల రిజర్వేషన్లు తక్షణం రద్దు చేయాలని వారు కోరుతున్నారు. 3. ఇళ్ల పంపిణీలో గిరిజనేతరులకు ప్రాధాన్యం ఇవ్వవద్దు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను రద్దు చేయాలని వారు స్పష్టం చేశారు. 4. మణుగూరు మున్సిపాలిటీ రద్దు గిరిజనుల హక్కులను కాపాడాలంటే మణుగూరు మున్సిపాలిటిని రద్దు చేసి తిరిగి గ్రామ పంచాయితీలుగా మలచాలని వారు కోరుతున్నారు. 5.




సమతా జడ్జిమెంట్‌ను అమలు చేయాలి పార్లమెంటులో స్థానిక ఆదివాసులకు ప్రత్యేక ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు, 'సమతా జడ్జిమెంట్'ను అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 6. కొత్త చట్టం తీసుకురావాలి. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతానికి వర్తిస్తున్న . జి. ఓ. ఎం. ఎస్ నెంబర్. 03 బదులుగా, 29 శాఖల సమన్వయంతో కూడిన ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిహెచ్ఎంసి పారుశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల చిట్లను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 17 (నిజం చెపుతాం ఉప్పల్ నియోజకవర్గం లోని చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మరియు డి చందన తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పారితోషికం ఇచ్చిన తక్కువే అని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మినగాలని



కొనియాడారు. కార్యక్రమంలో సానిటేషన్ సిబ్బంది టీఆర్ఎస్ పార్టీ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

# జూలై 23 తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి.

### - భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్

భద్రాచలం జులై17(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి,ఈ నెల 23 తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ఈ బందులో అత్యధికంగా విద్యార్థి లోకం పాల్గొనాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ కోరారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు దేవేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీంద్ర మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం గడుస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయలేదని దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని యజమాన్యాలు విద్యార్థులను తీవ్రస్థాయిలో గురి చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను (బిల్లులను) విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో




పాఠశాల నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాసులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులుసుప్రియ,తేజ,లాహరి,స్పందన, కీర్తి, కావ్య,మధు, సందీప్,సావూల్, ప్రవీణ్,సాయి వర్మ,అక్షిత్, చరణ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య రక్షణ కిట్టు పంపిణీ,





### - కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జులై 17 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్లో జిహెచ్ఎంసి సానిటేషన్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి రక్షణ కిట్టు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులను నియంత్రణకు చేసే సేవలు మరువలేనివని రక్షణ కిట్లు రెగ్యులర్గా వినియోగించుకొని విధులు నిర్వహించేటప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. డివిజన్లో ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా పనులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ చందన , డివిజన్ అధ్యక్షుడు బాకారంలక్ష్మణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,అలుగుల అనిల్. అల్వాల్ భాస్కర్, విజయ్, బొడిగె మల్లేష్, మోహన్, ఇతరులు పాల్గొన్నారు

# ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నిక

హుజూర్ నగర్ జులై 17 నిజం చెబుతా న్యూస్ హుజూర్నగర్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలలో మొత్తం 105 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఇందులో మర్సకట్ల శ్రీకాంత్ కు 76 ఓట్లు రాగా, ఇందిరాల రవికుమార్ కు 29 ఓట్లు పోల్ అయ్యాయి, 47 ఓట్ల భారీ మెజారిటీతో మర్సకట్ల శ్రీకాంత్ గెలుపొందినట్టు ఎలక్షన్ కమిటీ చైర్మన్ చేపూరి లక్ష్మణ్ ప్రకటించడం జరిగింది, మర్సకట్ల శ్రీకాంత్ కు జిల్లా అధ్యక్షులు కూకట్పల్లి లాలయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు



# ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టో శ్రీ చైతన్య, విద్యార్థుల ప్రతిభ

నేరేడుచర్ల, జులై 17(నిజం చెపుతాం న్యూస్):. ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ టాలెంట్ టెస్ట్ 2025లో ద్వితీయ బహుమతి సాధించిన శ్రీ చైతన్య పాఠశాల, నేరేడుచర్ల బ్రాంచ్ విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు ఇటీవల జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టో ప్రభంజనం సృష్టించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా




ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమెరికాలోని ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి "ఎంబార్ గ్లో" ప్రాజెక్టు అందుకోవడం హర్షనీయమని ఈ ప్రాజెక్టును విజయవంతంగా సాధించిన విద్యార్థులు ఏ జాన్ పాల్, ఎం హర్షిత్ వర్మ, ఏ శశాంక్, ఆర్ లక్ష్మీదీపక్, టి పార్థు, డి సాత్విక్ రెడ్డి, జి షణ్ముఖేష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ సార్ మరియు శ్రీవిద్య మేడం ఏజిఎం సుజిత మేడం, కోఆర్డినేటర్ వెంకట్ సార్, ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ గారు, డీన్ విజయకృష్ణ సార్, నాసా ఇన్చార్జి శ్రీదేవి మేడం, విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఎన్నో బహుమతులను సాధించి తల్లిదండ్రులకి గురువులకి సమాజానికి మంచి పేరు తేవాలని కోరారు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల

### - తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి పోస్ట్ కార్డు ద్వారా అర్జీ
### - పి డి ఎస్ యు ప్రధాన కార్యదర్శి జె.గణేష్

భద్రాచలం జూలై 17 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని జూనియర్ డిగ్రీ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ఉత్తరాలు వ్రాయడం జరిగింది ఈ సందర్భంగాజిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను మర్చిపోయింది అన్నారు దాదాపు రాష్ట్రంలో 8,000 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు విడుదల చేయని




కారణంగా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించడానికి డబ్బులు ఉన్నాయి కానీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవని విమర్శించారు విద్యారంగం నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫ్రీయంబర్స్మెంట్లను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు వి.భార్గవ్.వి. సరిత.బి వరుణ్ బి అరుణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

పాలేరు, జూలై 17 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ మండలం లో ప్రత్యేక వైద్య శిబిరాలుముదిగొండ గ్రానైట్,న్యూ లక్ష్మీపురం,మేడేపల్లి,చిరుమర్రి,కట్టకూరు గ్రామములో జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి ఆధ్వర్యంలో ఈ యొక్క ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరం నందు గ్రామప్రజలు చిరు వ్యాధులకు చికిత్స చేయించుకొని సంబంధిత మందులు తీసుకోవడం జరిగినది.అనంతరం ప్రజలకు సీజన్లో వచ్చు వ్యాధులపైన అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు.డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా సంబంధిత వ్యాధుల రాకుండ ఎలా జాగ్రత్త లు పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమం లో సిహెచ్ఓ మధుసూదనరావు,సూపెర్వైసోర్స్ లత, పద్మావతి, పి హెచ్ ఎన్ రాణి, ఏ యన్ మ్. ఎస్. కృష్ణమణి, నిలవతి, అరుణకుమారి, రత్నకుమారి, పద్మావతి, హేమలత, వసంత, ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.మెడేపల్లి ఉచిత వైద్య శిబిరం నందు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,మాజీ సర్పంచ్ రమేష్సూపెరవైజర్ లత,సెక్రటరీ



రమ్య,సంజీవరెడ్డి, ప్రసాద్, ఏఎన్ఎం. అరుణకుమారి పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎన్ సి డి. ప్రోగ్రాం ఆఫీసర్

పాలేరు, జూలై 17 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం (ఎన్ సి డి ) నాన్ కమ్యూనికేబుల్ డిసజ్ ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ డాక్టర్ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఫార్మసీ ల్యాబ్ మరియు వాక్సిన్ రూమ్ లను రికార్డు లను తనిఖీ చేశారు. ఎన్ సి డి సంబంధించి హైపర్ టెన్షన్ మరియు షుగర్ మరియు సరైన మందుల వాడకం చేసినట్లు అయితే ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకొనే విలుకలుగుతుందని, మరియుజీవన విధానాన్ని కొంత మార్చు కొని ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఉ ప్పు తగ్గించి, సరిఅయిన ఆహారం తీసుకున్నట్లయితే ఏ లాంటి కాంప్లెకసెషన్ కి గురికాకుండా జీవించావచ్చు అని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల వైద్యాధికారి



అరుణదేవి,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు,ఫార్మసిస్ట్ సత్యవతి,స్టాఫ్ నర్సాగరాజకుమారి, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో పాల్గొన్న పీసీసీ సభ్యులు

బోనకల్ : జూలై 17, నిజం చెపుతా%శీ% మండలంలోని కలకోట గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మధిర నియోజకవర్గం పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో క్షేత్ర పర్యటన చేసి యంగల ఆనందరావు, ప్రభాకర్ రావు ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకొని లబ్ధి పొందాలని ఆయన ఆకాంక్షించారు, అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వము ఇల్లు మంజూరు చేస్తుందని ఎవరూ నిరాశ చెందవద్దని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ యంగల దయామణి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్



యంగల రవి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు యంగల కృష్ణారావు, ఆనందరావు, ప్రభాకర్ రావు, సురేష్, పృద్వి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సహాయం అందజేత

**- కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రవికుమార్ గౌడ్..**

మాడ్గుల జులై 17 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని నల్లవారి పల్లి గ్రామానికి చెందిన గజ్జ చంద్రయ్య గౌడ్ గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కిందపడి వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్ల వారి పల్లి,ఆవురుపల్లి గ్రామపంచాయతికి చెందిన కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బాలమోని రవికుమార్ గౌడ్ చంద్రయ్య మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వ్యక్తిగతంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ



సంఘం అధ్యక్షుడు గౌని నరసింహ గౌడ్, కేశమోని శ్రీనివాస్ గౌడ్, గౌని నిరంజన్ గౌడ్, గజ్జ కృష్ణయ్య గౌడ్, బాలమోని కృష్ణయ్య గౌడ్, అల్వాల సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం నీటి సమస్య పై అధికారుల దృష్టి సారించండి





**- కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్**

అంబర్పేట్: జూలై17( నిజం చెబుతా )డివిజన్ పరిధిలోని పటేల్ నగర్, నరేంద్ర నగర్ లో వర్షం నీటి,సివరేజ్ డ్రైనేజీ సమస్యపై అధికారులు వెంటనే సమస్య పరిష్కరించాలని వాటర్ వర్క్స్ జీఎం డి జీ యం విజ్ఞప్తి చేశారు. గతంలో జీఎం రామకృష్ణ, డీజీఎం విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో గురువారం అంబర్పేట్ డివిజన్ కు జీఎం శ్రీధర్ రెడ్డి, డీజీఎం విష్ణువర్ధన్ రెడ్డి వచ్చి పటేల్ నగర్ నరేంద్రనగర్ లను సందర్శించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వర్షం నీరు వచ్చినప్పుడు వర్షం నీరు, సివరేజ్ రెండు ఒకే చోట కలిసి పటేల్ నగర్, నరేంద్ర నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునర్ అనీ వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా మోహిని చెరువు నుంచి వచ్చే నలల వల్ల పటేల్ నగర్ ప్రేమ్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా డివిజన్లో చేపట్టవలసిన డ్రైనేజ్ సమస్యలు నూతన అభివృద్ధి పనులు పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అధికారులు కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలకు పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆమునూరి సతీష్,జీ. మల్లేష్ యాదవ్, జాకీ బాబు, సలీం ,ఏ ఈ ప్రదీప్ కుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఇసుక లారీలను నియంత్రించాలి...

**- ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు పట్టణంలో లారీల ప్రవేశం నిషేదించాలి....**

**- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయ సూపర్డెంట్ కి వినతి పత్రం**

భద్రాచలం జులై 17(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల దుమ్ముగూడెం ఇసుక ర్యాంపుల నుండి అధిక లోడు తీసుకొని అతివేగంగా భద్రాచలం పట్టణంలో పయనిస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబు లో డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేగంగా పయనిస్తున్న ఇసుక లారీలను నియంత్రించి ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయ సూపర్డెంట్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు ఆది లు మాట్లాడుతూ అధికలోడులతో అతివేగంగా సమయం సందర్భం లేకుండా పాఠశాలల జోన్ల మీదుగా లారీలు ప్రయాణించడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. బుధవారం ఇసుక లారీ అతివేగంగా పట్టణంలోని నన్నపనేని మోహన హైస్కూల్ సమీపంలో ట్రాన్స్ఫర్ అని ఢీకొనగా మూడు స్తంభాలు కూలిపోయాయి అని అర్ధరాత్రి ఆ సంఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పిందని అదే ఉదయం పనివేళలో జరుగుతే తీవ్ర ప్రాణ నష్టం జరిగి ఉండేదని అన్నారు. ఇసుక లారీలనునియంత్రించేందుకు పోలీస్ ఆర్టీవో శాఖలను



సమన్వయం చేసి ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు పట్టణంలో ఇసుక లారీలను నిషేధించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా వందల కొద్ది లారీలు అధిక లోడులతో ప్రయాణించడం వల్ల రోడ్డును ధ్వంసం అయిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ఇసుక ర్యాంపుల నిర్వాహకులతో కుమ్మక్కవటంతోనే ఇటువంటి సంఘటనలు కొనసాగుతున్నాయని అధికారులు ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేసే ఇసుక లారీలను నియంత్రించాలని కోరారు. వీలైనంత త్వరగా ఇసుక లారీల నియంత్రణ జరగకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సరిహద్దుల దృక్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాకదాని మురళీకృష్ణ పోసి అజయ్ కుమార్ శ్రీను నాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదంలో మాడ్గుల తాహాసిల్దార్ కార్యాలయం ముందు రచ్చ రచ్చ





**- ఓ మాజీ ప్రజా ప్రతినిధి ప్రమేయంతో గైరాన్ భూమి పేరు మార్పిడి...**

**- అధికారుల తప్పిదంతో తన్నుకుంటున్న ఇరు వర్గాలు..**

**- గైరాన్ పట్టా మార్పిడితో అధికారుల తీరుపై మండల ప్రజల ఆగ్రహం...**

**- కాసులకు కక్కుర్తి పడి ఎంతకైనా బరితెగిస్తున్న రెవెన్యూ అధికారులు...**

మాడ్గుల జులై 17 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం లోని ఆర్కపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 278 లో 4-17 గుంటల భూమి ఎస్సీల పేరు మీద ఉన్న గైరాను పట్టాను ఆర్కపల్లి గ్రామ సమీప ఓ తండాకు చెందిన గిరిజన వ్యక్తికి ఓ మాజీ ప్రజా ప్రతినిధి ప్రమేయంతో ఆర్కపల్లి గ్రామంలో ఉన్న ఓ కోల్టిఫాం బడా వ్యాపారి అండ దండలతో,అదే గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్, బిజెపి నాయకుల సహకారంతో గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఏకంగా గైరాను పట్టాను సంబంధం లేని వ్యక్తుల పేరు మీద మార్చిన ఘన చరిత్ర గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన తాహా సిల్దార్ కే దక్కుతుందని మండల ప్రజలు బహిరంగంగానే విమర్శలు గుప్పించడం గమనార్హం. గురువారం బాధితులు దార్ల బిక్కయ్య సీత బిక్కయ్య లు గత కొన్ని నెలల నుండి తాహాసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన ప్రయోజనం లేదని బాధితులు మీడియా ముందు బోరుణ విలపించారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు చొరవ చూపి మాకు తగు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను బాధితులు కోరుతున్నారు

# ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జులై 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల కాంతివనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ హెచ్ సెలూన్ ను మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , పిఏసీ ఛైర్మెన్, స్థానిక శాసనసభ్యులు అరెఖపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు పలువురు ప్రముఖులతో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంతివనంలో నూతన హంగులతో 10వ బ్రాంచ్ ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ సెలూన్ దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్ లను ప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు విచ్చేసిన అతిథులను శాలువా కప్పి బోకేలతో



స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు, సెలూన్ నిర్వాహకులు మాదాసు రమేష్, ఉపేందర్ వారి కుటుంబ సభ్యులు తిరుపతి, సింహాద్రి, బాలు యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుని రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు పరామర్శ

మాడ్గుల జులై 17( నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముకు రోజు కృష్ణమాచారి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని వైద్యశాలలో చికిత్స పొంది ఆయన స్వగృహాలో విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.



# ఫౌండేషన్ తరపున విద్యార్థులకు చేయూత

మాడ్గుల జూలై 17 (నిజం చెపుతాం): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కెశ్య నాయక్ మెమోరియల్ ఫౌండేషన్ ఎల్లవేళలా ఆదుకుంటుందని ఫౌండర్ సూర్య నాయక్ అన్నారు.ఈ మేరకు మండలంలోని పల్లె తాండ, అందుగుల,కుభ్యతాండ, అసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్కూల్



బ్యాగ్స్,డిక్షనరీ, స్టేషనరీ కిట్స్ అందజేశామని ఫౌండర్ సూర్య నాయక్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కె శ్రీను నాయక్, వి హున్యా నాయక్, చాంప్లి బాయి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కట్టమైసమ్మ బోనాలు

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ జూలై 17 (నిజం చెపుతాం)బీ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో వెలిసినటువంటి కట్టమైసమ్మ ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ పాల్గొన్నారు . కట్ట పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని దాతల సాయంతో నిర్మించిన అన్నదాత సత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ స్థానిక మాజీ కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యులు దాతల సాయంతో నిర్మించినటువంటి అన్నదాత సత్రాన్ని ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా అనిపిస్తుంది.భవిష్యత్తులో ఈ గుడి కి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో మహిళలు పిల్లలు ఆటపాటలతో పోతురాజుల విన్యాసాలతో బోనాల పండుగ నిర్వహించడం చాలా సంతోషంగా ఉత్సాహంగా ఈ పండుగ నిర్వహించుకోవడం అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నలమోని శ్రీధర్ ముదిరాజ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు నలమో నీ బిక్షపతి ముదిరాజ్, ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు నడికుడ యాదగిరి యాదవ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి జంగరాజు ముదిరాజ్ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రోమియో రమేష్, ప్రచార కార్యదర్శి సురేష్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ సిద్దోటం బీరయ్య తులసి రామ్ నాయక్ రాథోడ్, నరసింహులు యాదవ్ మహమ్మద్ అలీ నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుపాకుల శేఖర్ ముదిరాజ్,అందే మోహన్ ముదిరాజ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్, శ్రీనివాస్,సీసీ కెమెరాల శ్రీనివాస్, కుమ్మరి బాలరాజ్ ఆటో కుమార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ సురక్షా కేంద్రంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు



## - మందుల పంపిణి

శేరిలింగంపల్లి, జులై 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ గంగారాంలోని బస్తీ ధవాఖానాలో బుధవారం రోజు కొండాపూర్ జిల్లా ఆసుపత్రి వారు హెల్త్ క్యాంపు నిర్వహించారు ఈ క్యాంప్ లో హెపటైటిస్ బి సి, సిఫిలిస్ అండ్ హెచ్ ఐ వి పరీక్షలు, సిఫిలిస్ పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఏవైనా అనుమానాలు ఉంటే 1097 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని, సంపూర్ణ సురక్షా కేంద్రం సేవలను వివరించారు. 87 మందికి హెచ్ ఐ వి పరీక్షలు, సిఫిలిస్ పరీక్షిలు నిర్వహించగా అందరికి నెగెటివ్ రిజల్ట్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్: స్ఫూర్తి, ఏఎన్ఎం: ప్రమీల, ఇందిర ఆశా వర్కర్లు నిర్మల, వెంకటలక్ష్మి, సబిత, సహాయక సిబ్బంది అంబిక, ఎస్ ఎస్ కె మేనేజర్ మంజుల, సిబ్బంది లక్ష్మి, అఖల తదితరులు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్ అమ్మవారి ఘట్టం ఊరేగింపులో సంజయ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు...



గండిపేట్, జులై 17 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ లోని శ్రీ బుజిలి మహంకాళి అమ్మవారి ఘటం ఊరేగింపులో భాగంగా గురువారం బిజెపి నాయకుడు గోపాల సంజయ్ కుమార్ ఇంట్లో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంటు బిజెపి కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, బుజిలి మహంకాళి టెంపుల్ చైర్మన్ గడ్డి చంద్ర శేఖర్, ఆకుల గోవర్ధన్ రావు, పూర్ణచంద్రరావు, నాగేందర్ ప్రకాష్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, వరాల భాస్కర్, అభిషేక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ

## - మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి..



మాడుగుల, జులై 17(నిజం చెపుతాం):మండల పరిధిలోని నల్లవారిపల్లిలో గీతా కార్మికుడు గజ్జ చంద్రయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గజ్జ చంద్రయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులనుఓదార్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు సుదర్శన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, మండల బిజెపి ఉపాధ్యక్షుడు వీర్లపల్లి మధు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేగులగడ్డ తండాలో రేబీస్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం



గరిడేపల్లి జులై 17 (నిజం చెపుతాం) గురువారం రోజు రేగుల గడ్డ తండ గ్రామంలో రేబీస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మధ్యకాలంలో రేగుల గడ్డ తండాలో పిచ్చికుక్క 4గురు మనుషులను, పశువులను కరవడం జరిగింది. వారికి యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేయించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి. నరేష్ మాట్లాడుతూ రేబీస్ వ్యాధి గురించి ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కుక్క కరిచిన పశువుల పాలను బాగా మరిగించి తాగినట్లయితే ఎటువంటి ప్రమాదం ఉండదన్నారు. ఈ విషయం పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా కుక్క, కోతి, పిల్లి, ఎలుకలు కరిచినప్పుడు తప్పకుండా రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని అన్నారు. కరిచిన వెంటనే గాయాన్ని సబ్బుతో కడగాలన్నారు. ఆ గాయం పైన ఎటువంటి పసుపు,పౌడర్లు వేయకూడదు, కట్లు కట్టకూడదు. ఎవరైనా కుక్క కాటు గురైనట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి కి వచ్చి యాంటీ రేబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. వ్యాక్సిన్ తీసుకోకపోతే వ్యాధి లక్షణాలు ముదిరి చనిపోవడం జరుగుతుందన్నారు. పెంపుడు జంతువుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వాటి లాలాజలం కూడా శరీరం మీద పడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.అంజయ్య గౌడ్, ఎం ఎల్ హెచ్ పి అశోక్, ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతి వివక్షపై పోరాటం చేసిన ధీరుడు నెల్సన్ మండేలా

## - నేడు నెల్సన్ మండేలా 107వ జయంతి



నిజం చెపుతాం జులై 17 : నల్లజాతి సూర్యుడిగా తెలుగు ప్రజలు అభివర్ణించే నెల్సన్ మండేలా వ్యక్తిత్వం మండే సూర్యునిలా ప్రఖ్యాతి పొందింది. దక్షిణాఫ్రికా రాజకీయ చరిత్రలో ప్రజల అంగీకారంతో ప్రజాస్వామ్యబద్ధంగా అధ్యక్ష పదవికి ఎన్నుకోబడిన తొలి నల్లజాతి నాయకుడు ఆయనే. నల్లజాతీయుల హక్కుల కోసం, స్వేచ్ఛ, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఈ మహనీయుడి జన్మదినాన్ని ప్రపంచం మొత్తం నెల్సన్ మండేలా డేగా ప్రతి సంవత్సరం జూలై 18న జరుపుకుంటుంది.నోబెల్ శాంతి బహుమతి గ్రహీతగా, భారతదేశం నుంచి భారతరత్న అందుకున్న మండేలా, కేవలం దక్షిణాఫ్రికాకే కాక, ప్రపంచ దేశాలకూ ప్రేరణగా నిలిచిన గొప్ప నాయకుడు. ఆయన జీవితం అనేక మలుపులతో, పోరాటాలతో నిండి ఉంది. మహాత్మా గాంధీని ప్రేరణగా తీసుకున్న ఆయన, అహింసాయుత మార్గాన్ని అనుసరించి ప్రపంచ శాంతికి తనవంతు కృషి చేశారు.బాల్యం %డ% విద్యాభ్యాసంనెల్సన్ మండేలా తెంబు రాజవంశానికి చెందినవాడు. దక్షిణాఫ్రికాలోని కేప్ ప్రాంతంలో ఆయన 1918 జూలై 18న జన్మించాడు. తండ్రి మూడవ భార్యకు జన్మించిన మండేలాకు తల్లిదండ్రులు "రోలిహ్లాహ్లా" అనే పేరు పెట్టారు. ఏడేళ్ల వయస్సులో పాఠశాల ప్రవేశం చేసిన ఆయనకు ఉపాధ్యాయుడు పలుకే శ్రమగా ఉ ండటంతో, ప్రసిద్ధ బ్రిటిష్ నావికాదళ నాయకుడు హొరేషియో నెల్సన్ పేరిట నెల్సన్ అని నామకరణం చేశారు.తండ్రి తొమ్మిదేళ్ల వయస్సులో మరణించడంతో, మండేలా విద్యాభ్యాసం కొనసాగిస్తూ 1937లో ఫోర్ట్ బ్యూఫోర్ట్‌లోని హీల్డ్‌టౌన్ కళాశాలలో చేరాడు. బాక్సింగ్, రన్నింగ్ లాంటి క్రీడలపై ఆసక్తి ఉన్నప్పటికీ, సమాజంలో జరుగుతున్న వివక్షత కారణంగా అవి కొనసాగలేదు.మెట్రిక్యులేషన్ తరువాత %దీ.ూా%. చదువు ప్రారంభించిన ఆయన, రాజకీయాలలో చురుకుగా పాల్గొనడంతో విశ్వవిద్యాలయం నుండి తొలగించబడ్డాడు. పెళ్లి విషయంలో ఒత్తిడి రావడంతో జొహన్నెస్‌బర్గ్‌కు వెళ్ళిపోయి అక్కడ చిన్న ఉ ద్యోగాలు చేశాడు. ఆ తరువాత దూరవిద్య ద్వారా %దీ.ూా%. పూర్తి చేశాడు. అనంతరం విట్‌వాటర్స్‌రాండ్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివాడు. అక్కడే జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తుల పరిచయం ఆయనకు జరిగింది.రాజకీయ అనుబంధం1948లో దక్షిణాఫ్రికా నేషనలిస్ట్ పార్టీ అధికారంలోకి రాగానే, నల్లవారు%-%తెల్లవారిగా ప్రజలను వర్గీకరించే విధానం అమలు చేయడం ప్రారంభమైంది. మండేలా తన స్నేహితులతో కలిసి ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పేద నల్లజాతి ప్రజలకు ఉచిత న్యాయసహాయం అందించారు.ఆయన గాంధీజీ మాదిరిగా శాంతియుత మార్గంలో పోరాటం ప్రారంభించారు. కానీ ప్రభుత్వ నీలవేళ్లు మారకపోవడంతో, అసహనం పెరిగింది. 1961లో ఆయన సాయుధ విభాగాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ సైనిక స్థావరాలపై దాడులకు శ్రీకారం చుట్టారు. జాతి వివక్షతను అంతమొందించేందుకు గెరిల్లా పోరాటాలకు కూడా సిద్ధమయ్యారు. ఈ కారణంగా అనేక చనిపోయారు.జైలు జీవిత1962 ఆగస్టులో మండేలా అరెస్ట్‌య్యాడు. అక్టోబర్‌లో అయిదేళ్ల శిక్ష విధించబడింది. 1964లో న్యాయస్థానంలో "నాకు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం ఉన్న సమాజమే ప్రియమైనది. దాని కోసం నేను జీవిస్తాను, అవసరమైతే చనిపోతాను" అని ఆయన గర్వంగా ప్రకటించారు.ఆపై ఆయనకు జీవితకాల శిక్ష విధించబడింది. 27 సంవత్సరాల జైలు జీవితం గడిపిన ఆయన18 సంవత్సరాలు రొబెన్ దీవిలో గడిపాడు. అల్ప స్థాయి ఖైదీగా నన్ను మానసిక, శారీరకంగా కుదిపేందుకు, లైమ్స్టోన్ ఖనిలో పనిచేయించటం వంటి కఠిన శిక్షలు విధించారు. చివరకు 1990లో ఆయన విడుదలయ్యారు.చివరి సంవత్సరాలుజూలై 2001లో మండేలాకు ప్రొస్టేట్ క్యాన్సర్ ఉ న్నట్లు నిర్ధారణ అయ్యింది. రెడియేషన్ చికిత్స అనంతరం, 2004లో ఆయన పబ్లిక్ జీవితానికి విరమిస్తున్నట్టు ప్రకటించారు. అయినా పూర్తిగా ప్రజల నుండి దూరంగా కాలేదు.2013 డిసెంబర్ 5న జోహానెస్‌బర్గ్‌లో శ్వాస సంబంధిత సమస్యలతో కన్నుమూశారు. ఆయన మరణంతో ఒక శతాబ్దపు గొప్ప నాయకుడు, మానవ హక్కుల పోరాట యోధుడు విడిచిపెట్టి వెళ్లాడు. కానీ ఆయన జీవితం, పటిమ, ప్రజాస్వామ్యానికి చేసిన త్యాగం, ప్రపంచ శాంతి కోసం అందించిన కృషి ఎప్పటికీ నిలిచి ఉంటుందిజయంతి సందర్భంగా...నేడు నెల్సన్ మండేలా 107వ జయంతిని పురస్కరించుకొని, ఆయన త్యాగాలను, ఉద్యమాన్ని, నాయకత్వాన్ని స్మరించుకుందాం.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు సందర్శించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు






ఆలేరు జూలై 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆలేరు మండలంలోని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్.పి.హెచ్.ఎస్) ఆలేరును గురువారం సందర్శించారు.ఈ సందర్శన సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు,శానిటేషన్,పౌష్టికాహార పంపిణీ,ప్రాథమిక వసతుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.విద్యార్థులతో మాట్లాడుతూ వారికి బోధన ఎలా జరుగుతోందో అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యను పొందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.ఉపాధ్యాయులు నిబద్ధతతో బోధించాలి,పాఠశాలల నిర్వహణ పట్ల ముఖ్యంగా తల్లిదండ్రులు,పాలకులు కూడా బాధ్యత వహించాలి అన్నారు.విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలనీ,తరగతి గదులు శుభ్రంగా ఉంచాలి,మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలనీ,పాఠశాలలో బాలికల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు.మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పాఠశాల టీచర్లు,హెడ్ మాస్టర్లు,స్థానిక అధికారులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఆరవ వార్డులో వార్డు కార్యాలయం ప్రారంభం చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




ఆలేరు జూలై 17 (నిజం చెపుతాం) కమిషనర్,డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం,జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచన మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ ఆరవ వార్డులో వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం వన మహోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రజల అవసరాలను దగ్గర నుండే పరిష్కరించేలా వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేయడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యం.ప్రజలు ఇకపై మున్సిపల్ కార్యాలయానికి వెళ్లకుండా,తమ సమస్యలను వార్డు ఆఫీసుల వద్దనే పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు.అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అవసరమైన వస్తువులు అందజేశారు.అందులో భాగంగా బట్టలు,సబ్బులు,నూనె,ఇతర హాస్నిక సామగ్రిని పంపిణీ చేశారు.అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మరియు స్పెషల్ ఆఫీసర్ ఎ.భాస్కర్ రావు మాట్లాడుతూ పౌరుల అవసరాలపై స్పందన మరింత వేగవంతం చేయడమే ఈ వార్డు కార్యాలయాల ఏర్పాటుతో సాధ్యమవుతుంది.ప్రతి వార్డ్ ఆఫీసరు బాధ్యతతో పనిచేయాలి అని సూచించారు.ఈ సందర్భంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించబడింది.ఆరవ వార్డులోని ప్రతి ఇంటికీ మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్ బి.జగన్ మోహన్,సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఈ.వెంకటేష్,యస్.స్వామి,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నర్సింహులు,వార్డు ఆఫీసర్ ఎం.లావణ్య,మున్సిపల్ సిబ్బంది,వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,బిల్ అసిస్టెంట్స్,ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పోచమ్మ బోనాలు



చందుర్తి జూలై 17(నిజం న్యూస్): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో గొప్పదైన ఆషాడ మాస బోనాల సందర్భంగా మండలంలోని లింగంపేట గ్రామంలో గల మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు గురువారం పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మాట్లాడుతూ... పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థినీ విద్యార్థులకు చిన్ననాటి నుండే మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు బోనం నెత్తిన పెట్టుకొని, పోతరాజుల వేషధారణలో గ్రామ విధుల వెంట ఆటలాడుతూ పాటలు పాడుతూ పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, మింగలి కవిత, ఇందూరి సౌమ్య, కముటం స్వప్న, పహిమ, మున్నిర, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి






**- గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు నిర్వహించాలీ**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- సనుగుల, రామారావుపల్లెలో ఆకస్మిక తనిఖీ**

చందుర్తి, జూలై17( నిజం న్యూస్):ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకొని.. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. చందుర్తి మండలంలోని రామారావు పల్లె గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరగడం గమనించిన కలెక్టర్.. వాటిని నియంత్రించాలని పంచాయతీ సెక్రెటరీ, అధికారులకు ఆదేశించారు.

**గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు నిర్వహించాలీ....**

సనుగుల గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఇరువైపులా గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడం, రహదారి వెంబడి వర్షపు నీరు ఉండడాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల వెంట గడ్డి, ఇతర మొక్కలు వెంటనే తొలగించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలనిసూచించారు. గ్రామంలో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు చేయించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# అంగన్ వాడీలో మేదో వికాస అభివృద్ధి



చందుర్తి జూలై 17(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం - 4 లో గురువారం విద్యార్థులకు రంగుల పరిచయంలో భాగంగా పసుపు రంగును దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. పసుపు రంగులో ఉండే పండ్లను, పుష్పాలను, వస్తువులను గుర్తించడం వంటి మేదో వికాస అభివృద్ధి పరిజ్ఞానాని నేర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు సంధ్య, చిన్నారుల తల్లులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి ఆర్టీసీ కండక్టర్ కు తీవ్ర గాయాలు



చందుర్తి జూలై 17(నిజం న్యూస్): చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ వంకాయల రాములు వేములవాడ బస్ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నాడు. గురువారం ఉదయం కిష్టంపేట నుంచి డ్యూటీ నిమిత్తం వేములవాడకు వెళ్లే సమయంలో కొనయపెల్లి శివారు వద్ద అతడి బైక్ అదుపుతప్పింది. దీంతో కండక్టర్ రాములుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని వేములవాడలోని చాణక్య నర్సింగ్ హెూమ్‌కు తరలించారు.

# మహిళల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







ఆలేరు జూలై 17 (నిజం చెపుతాం) మహిళలు ఆర్థికంగా ఎదిగి బలోపేతం కావడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం ఆలేరు పట్టణంలోని వై.ఎస్.ఎన్ ఫంక్షన్ హాల్ నందు,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు.మహిళలకు ఉచిత బస్సు,వంటగ్యాస్ ₹500కే,200 యూనిట్ల ఉచిత కరెంట్,వడ్డీ లేని రుణాల వంటివి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్నాయి.అలాగే నియోజకవర్గంలో 50% ఐకేపీ సెంటర్లు మహిళలకే కేటాయించారు.ఇళ్ల పట్టాలు మహిళల పేర్లపై మంజూరు చేశారు.సోలార్ పవర్ ప్లాంట్ల కోసం భూములు కేటాయించనున్నారు.మహిళలు బస్సుల యాజమాన్యం,పెట్రోల్ బంకులు,శక్తి క్యాంటీన్లను నడిపే అవకాశం కల్పించారు.ప్రమాదవశాత్తు మృతి చెందినవారికి రూ.10 లక్షల బీమా పరిహారం అందించనున్నారుఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా పథకాలను రూపొందిస్తున్న ప్రభుత్వం,సమగ్ర అభివృద్ధి కోసం మహిళల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తోంది.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి ఉత్సవాలు ఘనంగా నిర్వహించగలిగినందుకు గర్విస్తున్నాం.పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళలకే బాధ్యతలు అప్పగించడం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ చేశారు.వడ్డీ లేని రుణాలు: ₹1,44,20,489/-,ప్రమాద బీమా (నామినీ కటికల కిష్టయ్యకు): ₹10,00,000/-,బ్యాంకు రుణాలు: ₹51,77,26,000/-,లోన్ బీమా క్లెయిమ్స్: ₹11,53,008/- ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,అదనపు కలెక్టర్ భాస్కరరావు,గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

# అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల







యాదగిరిగుట్ట,జూలై17(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట పట్టణం కేంద్రంలో అగ్నిమాపక కేంద్ర కార్యాలయాన్ని గురువారం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి ప్రారంభించారు.ముందుగా అగ్నిమాపక పోలీసులు అందజేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం అగ్నిమాపక వాహనాలను,పనిముట్లు, మిషన్లను పనితీరు పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎక్కడ ప్రమాదం జరిగిన విపత్తులు ఎదురైన మొదటగా స్పందించే శాఖ అగ్నిమాపక శాఖ అని,ఈ అగ్నిమాపక శాఖ ఉన్న పేరును 2009 లో రాష్ట్ర విపత్తులు స్పందన,అగ్నిమాపక శాఖగా పేరు మార్చారని అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఇలాంటి భవనాన్ని డొనేట్ చేసిన పలు సంస్థలకు అభినందనలు తెలిపారు.తమ సంస్థ సంపాదించిన దాంట్లో విపత్తుల సమయంలో ప్రాణాలకు ప్రాణంగా పెట్టి పోరాడే వారికి ఇలాంటి భవనం నిర్మించి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి...

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 17 (నిజం చెపుతాం)గురువారం జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు.వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగక్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం,రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు.గతంలో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు.ప్రజలకు కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, దాదాపు లక్ష యాభై వేల ప్రైవేటు ఉద్యోగాల నియామకాలు చేశామని, ఒక ప్రణాళికబద్ధంగా నియామకాలు చేయడం వల్ల ఒక్క పొరపాటు కూడా జరగలేదని అన్నారు.పైరవీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తావు లేదన్నారు. మార్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం అని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన నిధి కేంద్రాలు గ్రంధాలయాలు...

**- రాష్ట్రంలోనే మొట్ట మొదటి డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన ఎంపీ డా :మల్లురవి ఎమ్మెల్యే మేఘారెడ్డిలు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 17 (నిజం చెపుతాం)గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని వారు ప్రారంభించారు.మారుతున్న కాలానుగుణంగా ఆధునికతను అందిపుచ్చుకునే రీతిలో ఈ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేశారని ఇందులో చదవడంతోపాటు వినటం కూడా జరుగుతుందన్నారు.ఈ ఆధునిక గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువత సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డీఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవానికి భారీగా తరలిరండి కమతం వెంకటేష్



ఆదోని జూలై17( నిజం న్యూస్) ఈ నెల 22న డిఈఎఫ్ ఆవిర్భవ దినోత్సవ సభను జయప్రదం చేసి,,, మన ఆత్మ గౌరవాన్ని చాటుకుందాం,,అని

రాష్ట్ర డిఈఎఫ్ ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ పత్రిక ముఖంగా రాష్ట్రంలో దివ్యాంగులు పిలుపునిచ్చారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మంగళవారం 22వ తేదీన దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేలా, సాధికారతే లక్ష్యంగా, కర్నూల్ లో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం లో జరగబోయే దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) ఆవిర్భవ దినోత్సవం వేడుకలను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి ఉన్నత అధికారులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రముఖులు ప్రజా సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలియజేశారు జై దివ్యాంగ్ జై జై దివ్యాంగు జై బోలో భారత్ మాతాకీ జై

## నిబంధనల ప్రకారం ఎరువులు,విత్తనాలు విక్రయించాలి

**- స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి**
**- నకిలీ ఎరువులు,విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- చందుర్తి మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలు, పీఏసీఎస్ లు ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**





చందుర్తి, జూలై-17( నిజం న్యూస్):నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాహాఆదేశించారు. చందుర్తి మండలంలోని మరిగడ్డ శ్రీ పవన కుమార ఫెర్టిలైజర్ దుకాణం, చందుర్తి మండల కేంద్రం, సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు దుకాణాల్లోహానిలువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**- సర్పంచ్ గౌరీ రాజేశ్వరి ఆధ్వర్యంలో**

పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) జూలై 17సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం యూ కొత్తపల్లి మండలం నాగులపల్లి గ్రామంలో



శివాలయం సెంటర్లో ఉన్న రైతు క్లబ్ లో ఏర్పాటు చేశారు. నాగులపల్లి గ్రామంలోని ప్రజలు కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని డాక్టర్ల చేత ఉచిత కంటి పరీక్షలు చేయించుకుని వారికి తగిన మందులు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగింది సుమారు 300 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన అంతర్జాతీయ న్యాయ దినోత్సవం



కాకినాడ, జూలై 17 (నిజం ప్రతినిధి)స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రముఖ న్యాయవాది కృష్ణ ప్రకాష్ చే అవగాహన సదస్సు నిర్వహించారు.డా.అడ్డాల మాట్లాడుతూఈనేర న్యాయ వ్యవస్థను గుర్తించే ప్రయత్నంలో భాగంగా జూలై 17న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ దినోత్సవం అని, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టును సృష్టించిన ఒప్పందాన్ని స్వీకరించి కంపాలాలో ( ఉగాండా ) జరిగిన రోమ్ శాసనం యొక్క సమీక్ష సమావేశంలో,రాష్ట్ర పార్టీల అసెంబ్లీ జూలై 17ని అంతర్జాతీయ నేర న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందని తెలిపారు.ప్రముఖ న్యాయవాది కృష్ణ ప్రకాష్ మాట్లాడుతూతీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో న్యాయం యొక్క ప్రాముఖ్యత మరియు ఆదేశం గురించి ప్రజలకు అవగాహన పెంచడం ఈ యొక్క ఉద్దేశ్యం అని, వివిధ రకాల నేరాలకు న్యాయం నుండి చాలా కాలంగా దూరంగా ఉన్న వారి గురించి అవగాహన పెంచడంలో కూడా ఇది సహాయపడుతుంది అని, మానవ హక్కులను ముందుకు తీసుకెళ్లడం, న్యాయం కోసం పోరాడటం మరియు క్రిమినల్ విచారణలను వేగవంతం చేయడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడంలో ఇది సహాయపడుతుందని అన్నారు. ముఖ్యంగా మానవాళికి వ్యతిరేకంగా నేరాలు, యుద్ధ నేరాలు, మారణహోమం మరియు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వారి పనులకు జవాబుదారీగా ఉంచడం యొక్క ప్రాముఖ్యతను, స్మరించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) టీమ్ అనే కొత్త వ్యవస్థ ఏర్పాటు





కాకినాడ, జూలై 17 (నిజం ప్రతినిధి): మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల్లో అవగాహన, చైతన్యం పెంపొందించేలా జిల్లాలోని అన్ని పాఠశాలల్లోనూ ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో పాఠశాలలకు, విద్యార్థులకు మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడం, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, ప్రతి పాఠశాలలోను ఈగల్ క్లబ్ ఏర్పాటు ఆవశ్యకత వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ తో కలిసి జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు, గంజాయి వంటివి వాడకం, అమ్మకం, రవాణాను అరికట్టేందుకు ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) టీమ్ అనే కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఈగల్ టీం మత్తు పదార్థాలు వాడేవారిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంచే చర్యల్లో భాగంగా ప్రతి పాఠశాల, కళాశాలలోని ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈగల్ క్లబ్ లో ప్రతి పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు మొత్తం10 మందితో జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, జూనియర్ కళాశాల్లో ఈగల్ క్లబ్ లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, ఎదురయ్య దుష్పరిణామాల పట్ల విద్యార్థుల్లో అవగాహన, చైతన్యాన్ని పెంపొందించేందుకు ఈగల్ క్లబ్ లు పనిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డ్రగ్స్, మత్తు పదార్థాలపై మిషన్ మోడ్ లో ప్రతి పాఠశాల, కళాశాలలోను విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 30 నాటికి అన్ని పాఠశాలల్లో ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేయడం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడకం, అమ్మకం, రవాణా వంటి కేసుల్లో దోషులుగా ఉన్న వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.జిల్లాలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన విషయాలు తమ దృష్టికి వచ్చిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్-1972 కి సమాచారం ఇవ్వాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటు మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా ఉంచేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన ఈగల్ క్లబ్ ల ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తించి తప్పనిసరిగా అన్ని పాఠశాలల్లను ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల రావు, ఈగల్ టీం అధికారి కె.ధర్మతేజ, డిప్యూటీ డీఈవోలు, అన్ని మండలాల ఎంఈవో ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జనరల్ బాడి మీటింగ్ మరియు నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలి..

**- తాండ్ర సాంబశివరావు**



బాపట్ల( నిజం చెపుతాం) ఈ నెల 20 వ తేదీన అనంతపురం జిల్లా అనంతపురం పట్టణం లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ప్రతిష్టాత్మకంగా జరగబోవు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొదటి జనరల్ బాడి మీటింగ్ మరియు నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనరల్ బాడి సభ్యులతో పాటు మాజీ సైనికులందరూ తరలి రావాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకారం తో పాటు, మాజీ సైనికుల సంక్షేమం కోసం భవిష్యత్తు ప్రణాళికపై చర్చలు జరిపి, కార్యాచరణ ప్రకటన ఉంటుంది అని తెలియ జేశారు. మాజీ సైనికుల కు ల్యాండ్ ఆలోట్ మెంట్ విషయమై రిటైర్మెంట్ తర్వాత మూడు సంవత్సరాల లోపులోనే అప్లై చేసుకునే విధానానికి స్వస్తి పలకాలని, మాజీ సైనికుడు తన జీవిత కాలంలో ఎప్పుడైనా ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి వెసులుబాటు కల్పించాలి అని రాష్ట్ర కమిటి, ప్రభుత్వ పెద్దలు అయినటువంటి ముఖ్యమంత్రి గారికి, ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి మరియు సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ గారికి పంపిన లెటర్ కు మద్దతుగా ప్రతి అసోసియేషన్ నుండి లెటర్ లు రాష్ట్ర కమిటీకి అందించాలి అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయి సమావేశం కొరకు పగడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్న అనంతపురం జిల్లా మాజీ సైనిక అసోసియేషన్ సభ్యులకు అందరూ సహకరించి, ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు మరియు షేక్ కరిముల్లా లు పాల్గొన్నారు.

## ఉల్లాస్... అక్షరాంధ్ర... అక్షరాస్యత కార్యక్రమం లో అధికారులందరూ భాగం అవ్వాలి




**- జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి.**

కాకినాడ, జూలై 17 (నిజం ప్రతినిధి):గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025.. 26 సంవత్సరానికి సంబంధించినటువంటి అక్షరాంధ్ర ..అక్షరాస్యత కార్యక్రమానికి సంబంధించినటువంటి జిల్లాస్థాయి అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది... ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా 2023 వ సంవత్సరంలో నిర్వహించినటువంటి క్యాస్ట్ సర్వే ద్వారా 3,39,963మంది వయోజనులైన నిరక్షరాశులను కాకినాడ జిల్లాలో, జిల్లా గ్రామ మరియు వార్డు సచివాలయాల శాఖల ద్వారా గుర్తించడం జరిగిందని తెలిపారు. వారి నుండి కాకినాడ జిల్లాలో మొదటి విడతగా 2025-26 సంవత్సరం లో1,03,081 మంది వయోజనులైన నిరక్షరాశులను తీసుకుని వారిని అందరిని అక్షరాస్యులుగా చేయడానికి సంబంధిత శాఖల ద్వారా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తదుపరి మూడు సంవత్సరాల లో మొత్తం 3,39,963మంది నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా చేసి కాకినాడ జిల్లాని అక్షరాస్యతలో మొదటి స్థానంలోకి తీసుకుని రావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు...కాకినాడ జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి శ్రీ అనిశెట్టి వెంకట్రావురెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం అనగా 2024 -25 సంవత్సరంలో ఉల్లాస్ అక్షరాస్య కార్యక్రమం 27 మండలాల్లో నిరక్షరాశులయిన డ్వాక్రా గ్రూపు మహిళలని 6,806 మందిని గుర్తించి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో, డిఆర్డిఏ పిడి గారి సహకారంతో 6,806 మందిని అక్షరాస్యులుగా తయారు చేయడం జరిగిందని తద్వారా రాష్ట్రస్థాయిలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంలో కాకినాడ జిల్లా 7 వ స్థానం సాధించిందని తెలిపారు.ఇప్పుడు జరుగుతున్న రెండో దఫా అక్షరాంధ్ర.. అక్షరాస్యత కార్యక్రమం ఈనెల 25వ తారీకు వరకు మండలాలలో వాలంటరీ టీచర్స్ ని గుర్తించి, వారికి మ్యాచింగ్ - బ్యాచింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటరీ టీచర్ ని ఏర్పాటు చేస్తారని, తర్వాత ఈనెల 25వ తారీకు నుండి 28వ తారీకు వరకు ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని, 29వ తారీకు నుండి ఆగస్టు ఆరో తారీకు వరకు మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్ కి, రిసోర్స్ పర్సన్స్ కి శిక్షణ కార్యక్రమాలు ఎంపీడీవో గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, ఆగస్టు ఏడో తారీఖు నుండి ఫిబ్రవరి 2026 వరకు 100 గంటల తరగతులు నిర్వహిస్తామని , ఈ శిక్షణ తరగతులలో వయోజనులైన నిరక్షరాశులకు, ఫైనాన్షియల్ లిటరసీ, డిజిటల్ లిటరసీ, మరియు ఫంక్షనల్ లిటరసీ లలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని, తర్వాత మార్చి నెలలో వారికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వయోజన విద్య నోడల్ అధికారి అనిశెట్టి వెంకటరావురెడ్డి తెలియజేశారు.ఈ సమావేశంలో సీఈఓ జడ్పీ, పి డి డి ఆర్ డి ఎ, డిఇఓ, డిపిఓ, పిడిఐసిడిఎస్, పిడి మెప్మా, పిడి డ్వామా, డి పి ఆర్ ఓ, వయోజన విద్య నోడల్ అధికారి, జి ఎస్ డబ్ల్యు ఎస్ ఇంచార్జీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు నీరు లేక రైతులు ఇక్కట్లు



కాకినాడ, జూలై 17 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో సుమారు 240 ఎకరాల ఆవభూమి లోని మురికి నీరు దిగువకు వెళ్ళక సుమారు సన్నకారు రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్నీ స్థానిక జనసేన నాయకులు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆదివారం రోజున కాలువ పూడిక తీత పనులు మొదలు పెట్టించి ఆ పనులను నేడు పరిశీలించి, సాగు కోసం ఏలేరు నుండి రావాల్సిన నీరు ఇంకా రాలేదని రైతులు తెలుపగ వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి తక్షణమే నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలి అని ఆదేశించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దీనికి స్థానిక రైతులు, పెద్దలు హర్షం వ్యక్తం చేసారు.

# పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరం



**- నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 17 (నిజం చెపుతాం)గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సిఎస్ఆర్ లో భాగంగా ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ లైబ్రరీ ఒక వరమని అన్నారు. ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని విషయాలను ఆన్లైన్ క్లాసెస్ ద్వారా వినవచ్చని చెప్పారు. అంతేకాకుండా, ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని విషయాలు కూడా డిజిటల్ లైబ్రరీలో మిళితమై ఉన్నాయని వాటిని గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో తాగునీటి సమస్య గురించి విద్యార్థులు ప్రస్తావించగా ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మెగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తి లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 17 (నిజం చెపుతాం) నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని అటు ప్రభుత్వ ఉద్యోగ కల్పన కోసం ఇటు స్వయం ఉపాధి కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి గారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారి అర్హతకు తగ్గ ఉపాధిని కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని వారు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని ఇక్కడ నైపుణ్యాలను బట్టి ప్రతి ఒక్కరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఇక్కడ శిక్షణ పొందవచ్చునని వారు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్ల చైర్మన్, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల వేలం ప్రభుత్వం నకు తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల ఆదాయం



గూడూరు ప్రతినిధి జులై 17 నిజం చెబుతాం గూడూరు మండలం లో ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, శ్రీ బి కిరణ్ గారి ఆధ్వర్యంలో వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా 8,28,700 దీనికిగాను జిఎస్టి రూపంలో 1,43,928 మొత్తంగా 9,72,628 ప్రభుత్వానికి రాబడి రావడం జరిగింది. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావు పెట్, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన సుమారు 70 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్రిక మిత్రులకు మరియు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, శ్రీ బి కిరణ్, గూడూరు సిఐ ఎన్. బిక్షపతి ఎస్సై రాజేశ్వరి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ పోస్ట్ ఆఫీస్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు





కాకినాడ, జూలై 17 (నిజం ప్రతినిధి):నూతనంగా సమకూరిన భవన వసతులతో పెద్దాపురం సబ్ ఫోస్టాఫీసు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. పెద్దాపురం పట్టనంలో కోటీ 78 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సబ్ పోస్టాఫీసు భవనాన్ని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం మద్యాహ్నం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. పట్టనంలోని టిటిడి కళ్యాణ మండపం సమీపంలో 390 చదరవు మీటర్ల స్థలంలో 2,464 చదరపు అడుగుల విస్తీర్ణంతో రెండు అంతస్తులుగా ఈ భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దాపురం ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, తపాలా సంస్థ పట్టనాలతో పాటు మారుమూల గ్రామాల ప్రజలకు 170 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ ప్రజల జీవితాల్లో అంతర్భాగంగా మారిందన్నారు. మారుతున్న ప్రజావసరాల కనుగుణంగా ఉత్తరాల బట్వాడాతో బాటు, ఈ కామర్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, ఆధార్, పాస్ పోర్టు, సేవలు, రైల్వే టికెట్ల జారీ వంటి సేవలను తపాలా శాఖ విస్తరించిందన్నారు. విశ్వసనీయత, సమర్థతలకు మారుపేరైన తపాల శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి చంద్రశేఖర్ కోరారు. అనంతరం కాకినాడ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ దాసరి సూర్య ఉమా నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, స్థానిక శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొద్దు తులసి నూతన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, సబ్ పోస్టాఫీస్ కౌంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇండియా పోస్ట్ ఇటీవల డిజిటల్ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుని, ఆధునిక సాంకేతికత విధానాల్లో ప్రజలకు మెరుగైన, సత్వర సేవలు అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా మొబైల్ బ్యాంకింగ్, క్యూ ఆర్ కోడ్ ఆధారిత చెల్లింపులు,, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలు, ఇ-పోస్ట్ ద్వారా మెయిల్ ని డిజిటల్ గా పంపే అవకాశం, ట్రాకింగ్ సిస్టమ్ తో రిజిస్టర్డ్ / స్పీడ్ పోస్ట్ ను ఆన్ లైన్ లో ట్రాకింగ్, ఐపిబి మొబైల్ యాప్, పోస్టల్ ఇన్ఫో యాప్ సేవల సమాచారాన్ని పొందేందుకు ఆన్ లైన్ పోర్టల్, ఆధార్ నవీకరణ, ఆధార్ ఆధారిత నగదు ఉపసంహరణ, డిజిటల్ బ్యాంకింగ్ లాంటివి తీసుకొచ్చిందని చెప్పారు. తద్వారా గ్రామాల నుండి నగరాల వరకు ప్రతి పౌరుడిని డిజిటల్ ఇండియాలో భాగస్వామిని చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇండియా పోస్ట్ ద్వారా ప్రవేశపెట్టిన పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు సేవలు అన్ని తరగతులు వారు ఉపయోగించుకునేలా రూపొందించిందని అలాగే ప్రజలందరూ ఏ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అలాగే దేశ అభివృద్ధి ప్రస్తానంలో పోస్ట్ ఆఫీసులు అందిస్తున్న సేవలను ఎమ్మెల్సీ కొనియాడారు. విశిష్ట అతిధి పెద్దాపురం శాసనసభ్యులు, నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ ఇండియా పోస్ట్ అనేది భారత ప్రభుత్వానికి చెందిన అతి పురాతన మరియు విశ్వసనీయ సేవా సంస్థ అని ఇది దేశవ్యాప్తంగా మూరుమూల ప్రాంతాలకు సైతం విస్తృతమైన నెట్ వర్క్ ను కలిగి ఉంది అని తెలియచేసారు. భారత తపాలా శాఖ ప్రజలకు నాణ్యమైన, భరోసా కలిగిన సేవలను చేరువలో అందిస్తూ, గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రజలు తపాలా శాఖ సేవలు వినియోగించుకోవాలని తెలియజేశారు. అలాగే పెద్దాపురం సబ్ పోస్టాఫీస్ భవన నిర్మాణం కోసం 1.78 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఎమ్మెల్యేగా తన హయంలో అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన ఉద్ఘాటించారు. గౌరవ అతిధి పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొద్దు తులసి మంగతయారు మాట్లాడుతూ పట్టనంలో సబ్ పోస్టాఫీసుకు నూతన భవన నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. సభాధ్యక్షులు కాకినాడ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ దాసరి సూర్య ఉమా నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన మాట్లాడుతూ 15 మంది సిబ్బందితో నిర్వహిస్తున్న పెద్దాపురం సబ్ పోస్టాఫీసు సేవలను, పట్టన, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్‌ను సస్పెండ్ చేయాలి

**- అతనికి సహకరిస్తున్న ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్, హౌస్ మాస్టర్ లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**- తేజావత్ వాసు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**- బోడ రమేష్ నాయక్మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు**



మహబూబాబాద్, జులై,17,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో పనిచేస్తున్న టీచర్ గణపతి గర్గో ఆ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోకుండా ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అతనికి సహకరిస్తున్నారు వారి పైన కూడా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. మానుకోట గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉత్తర భారత దేశానికి చెందిన టీచర్లు గిరిజన విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అమ్మాయిలపై చేయి వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఈ విషయం బయట తెలిస్తే నీకు ఇంటర్ రెండవ సంవత్సరంలో ప్రవేశం కల్పించమని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా ఈ ఎం ఆర్ ఎస్ లలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల చులకన వహిస్తూ బేధాభిప్రాయాలు సృష్టిస్తున్నారు. ఈ విధంగా అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, ఉద్యోగుల పట్ల దక్షిణ భారతదేశం అనే విధంగా వేదాభిప్రాయాలు సృష్టిస్తున్న వారిపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వారికి సహకరించిన ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ హౌస్ మాస్టర్ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బేరం మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్ నాయక్ పాల్గొన్నారు.

# ఉత్సవ విగ్రహం - నిఘానేత్రం...

బయ్యారం:జులై. 17.(నిజం చెపుతాం )బయ్యారం మండలంలో ఇటీవల కాలంలోవరుస దొంగతనాలు,ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. అలాగే తరచుగా జరిగే గొడవలకు ఎలాంటి సాక్ష్యాధారాలు ఉండకపోవడంతో బాధితులకు సరైన న్యాయం జరగడం లేదు. ఒక్కసారి సీసీ కెమెరాల్లో రికార్డు అయిన తరువాత ఎలాంటి మార్పునకు అవకాశం ఉండదు. వాహనాలను ఢీకొట్టి పారిపోయేవారు, బైకులు దొంగిలించే వారు, మహిళల మెడలో పుస్తెలతాళ్లు అపహరించేవారు సీసీ కెమెరాల్లో నిక్షిప్తం అవడంతో తప్పించుకునే ఆస్కారం ఉండదు. గ్రామాల్లో నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు అత్యంత అవసరం. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. గ్రామాలు నిత్యం సీసీ కెమెరాల పర్యక్షణలో ఉండడం వల్ల నేరాలు, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు అదుపులో ఉండటంతోపాటు శాంతియుత వాతావరణం నెలకొంటుంది. యువత గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా అరికట్టవచ్చు. ప్రతి గ్రామంలో దాతలు ముందుకువచ్చి కెమెరాల ఏర్పాటుకు పోలీసులకు సహకరిస్తే నేరాలను నియంత్రించవచ్చు. ఎక్కడ ఎలాంటి నేరం జరిగిన లేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగిన వాటిని ఛేదించేందుకు దాదాపు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు. అయితే కొన్ని సందర్భాల్లో సంఘటనకు సంబంధించి సరైన ఆధారాలు లేకపోవడంతో కేసుల దర్యాప్తులో జాప్యం జరుగుతున్నది. అయితే పోలీసులు కేసులను ఛేదించేందుకు ప్రజల సహకారంతో పాటు స్థానికంగా అన్నిచోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే అనుకున్న సమయంకన్నా ముందుగానే పోలీస్ సిబ్బంది కేసులను ఛేదిస్తారు. పూర్వ విద్యార్థులు గడిచిన కాలంలో బస్ షెల్టర్,శవాల రథాలను,ఫ్రీజర్స్ గ్రామం కోసం దానం చేసిన వారు ఉన్నారు. అలాగే తోటి మిత్రులు ఆపదలో ఉంటే వెంటనే స్పందించి వారికి సహాయం చేసిన వారు ఉన్నారు. మన మండల ప్రజల శాంతి భద్రతల కోసం దాతలు,వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసి పోలీసులకు,ప్రజల శ్రేయస్సు కోసం సహకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పోలీసుల ప్రోత్బలంతో కొంతమంది దాతలు నిజానేత్రాలు



ఏర్పాటు చేసినప్పటికీ పర్యవేక్షణలేక, ఉత్సవ విగ్రహాల వెల వేల బోతున్న సందర్భాలు మన మండలంలోఉన్నవి. బయ్యారం లారీ ఆఫీస్ వద్ద ఉన్న నిఘా నేత్రాలు మాత్రమే పనిచేస్తున్నాయి. దాతలు మేధావులు మరియు అధికారులు పనిచేయని నిఘా నేత్రాలను పరమత్తు చేయించి నేరాలు అరికట్టడంలో పోలీసు సిబ్బందికి సహాయపడాలని ప్రజలు కోరుతున్నారు.

# బదిలీలు ప్రమోషన్స్ షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

**-జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య**



తొర్రూరు జూలై17 (నిజం చెప్పుతాం)రాష్ట్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీ హెడ్మాస్టర్,స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం వెంటనే బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కొండ నాగ మల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగ మల్లయ్య మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల జీతాలు 010 హెడ్ కింద ఇవ్వాలని,మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు 5571 మంజూరు చేసి బిఈడి ,డి ఈడి అర్హతలు ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రఫీ,ఉపాధ్యక్షులు చైతన్య,మల్లయ్య,మండల కార్యదర్శి శంకర్,మధు, వెంకటయ్య, మహేష్, మహేందర్, చిత్రాంజలి,శేషు,సమత,సంగీత ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు,సుల్తానా,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్



రామగుండం జూలై 17, (నిజం న్యూస్) గురువారం రోజున రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ టౌన్షిప్ 24వ డివిజన్‌లో నిర్వహించిన ఆషాఢమాస పోచమ్మ బోనాల ఉత్సవాల్లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 24వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కవిత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో..ఎంతో వైభవంగా నిర్వహించబడిందిఈ సందర్భంగా..మనాలి ఠాకూర్ బోనాలు సమర్పించి,పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజల ఆరోగ్య సౌఖ్యాలు, శాంతి,సమృద్ధి కలగాలని తల్లిని ప్రార్థించారు. అనంతరం అక్కడ ఉన్న స్థానిక మహిళలు,యూత్ మరియు ప్రజానాయకులతో ముచ్చటిస్తూ,వారు ఎదుర్కొంటున్న సమస్యలు,అభివృద్ధి అవసరాలపై అవగాహన పొందారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. భవిష్యత్తులో ఇటువంటి సంప్రదాయ కార్యక్రమాలను ప్రభుత్వం సహకారంతో ఇంకా ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు తమ పరంగా ఎల్లవేళలా మద్దతు అందిస్తామని మనాలి ఠాకూర్ హామీ ఇచ్చారు.

# తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలకు ఎంపికైన కాళేశ్వరం విద్యార్థులు.




మహాదేవపూర్ (భూపాలపల్లి) జూలై 17 (నిజం చెవ్పుతాం)జయుశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర క్రీడ పాఠశాలకు ఎంపికయ్యారు. ఈనెల 1నుండి 8వరకు హైదరాబాదులోని హకీంపేట్ క్రీడా పాఠశాల ఆవరణలో జరిగిన ఎంపిక పోటీలలో జిల్లా నుండి ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగవ తరగతి లో తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. ఎంపికైన వారిలో కోల శాన్వి, గంట హరిచందన, నాగుల తులసి అనే ముగ్గురు విద్యార్థులు కాళేశ్వరం గ్రామం నుండి ఎంపికయ్యారు. ముగ్గురిలో ఇద్దరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు క్రీడ పాఠశాలకు ఎంపికైన చిన్నారులను అభినందించారు . తమ నియోజకవర్గం నుండి ముగ్గురు విద్యార్థులు క్రీడ పాఠశాలకు ఎంపిక అవ్వడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను గ్రామస్తులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించి, పిల్లలు పై చదువులు చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నారు.

# పదోన్నతి పొందిన ఏఈ రాజేష్‌కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఘన సన్మానం



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 17(నిజం న్యూస్)నర్సంపేట మున్సిపాలిటీలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా (%ూజు%) విధులు నిర్వహిస్తున్న రాజేష్ గారు ఇటీవల డిప్యూటీ ఇంజినీర్ (%ణజు%)గా పదోన్నతి పొందిన సందర్భంగా, ఆయనకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఘన సన్మానం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఏఐసిటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు శాలువా కప్పి, సన్మానించి జరిపారు.ఈ సందర్భంగా ఏఐసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ మాట్లాడుతూ %-%"చాలా తక్కువ కాలంలోనే డిఈ పదవిని అందుకోవడం గర్వించదగ్గ విషయం. నర్సంపేట మున్సిపాలిటీలో రాజేష్ గారు చూపిన విధానపరమైన సమర్థత, ప్రజల పట్ల నిబద్ధత అనూహ్యమైన మన్ననలు పొందేలా చేశాయి. పదవిని కేవలం హోదాగా కాకుండా, ఒక బాధ్యతగా భావించి సేవ చేయగలిగితేనే దాని విలువ పెరుగుతుంది," అన్నారు.అంతేగాక, "రాజేష్ గారి సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయి. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోనెల శ్రీనివాస్, చందు, అనిల్ మహేంద్ర, గాజుల శ్రీను, పవన్, శ్రీధర్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్‌లో వ్యక్తి మృతి



జడ్చర్ల జూలై 17 (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపాలిటీలో సంజీవయ్య కాలని సమీపంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్ లో వ్యక్తి మృతి. కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు మినీ ట్యాంక్ బండ్ పై నడక చేస్తుండగా నీళ్లలో పడ్డ వ్యక్తిని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు సంఘటన స్థలానికి పోలీసులొచ్చి యువకున్నీ బయటికి తీసి పరిశీలించగా పట్టణంలోని వాల్మీకి నగర్ కి చెందిన కాటమోని రాజు వయసు (30) %ూ/శీ% ఆంజనేయులు అని నిర్ధారించుకుని మృతుడి బంధువులకు తెలుపగా వారు వచ్చి గుర్తుపట్టారు ఈ విషయంపై ఎస్సైని వివరణ కోరగా మృతుడు ప్రమాదవశాత్తు పడ్డాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనేది దర్యాప్తు చేస్తామన్నారు

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

## - పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి.మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు)జులై17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేర్ప్ పి. కట్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసినఘనత తమ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు జియోజకవర్గం లో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం





జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజన నాయకుల సస్పెన్షన్ సిగ్గుచేటు

## - మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్

తొర్రూరు జూలై17 (నిజం చెప్పుతాం)కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న దళిత బహుజన నాయకుల సస్పెన్షన్ సిగ్గుచేటని జాతీయ మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు గోడిశాల నవీన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద యాకమల్లు లు అన్నారు. గురువారం జాతీయ మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూతొర్రూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దళిత బహుజన బిడ్డలు మెరుగు మల్లేశం గౌడ్,చిట్టిమల్ల మహేష్,బాలు నాయక్ లను అనైతికంగా పార్టీ నుంచి బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉండి దళిత బహుజనల



ఆశయాలు, అభివృద్ధి కోసం అహర్నిశలు చేస్తూ పార్టీలో వివిధ హోదాలలో గుర్తింపు తెచ్చుకొని పార్టీలో జరుగుతున్న విధానాలను ప్రశ్నించినందుకు నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఒంటెద్దు పోకడలను సరిచేసుకోవాలని, సీనియర్ నాయకులను కలుపుకొని కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని అడిగినందుకు సస్పెండ్ చేయడం వారి అగ్రవర్ణ నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు.మహేష్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుని హోదాలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు పనిచేస్తున్నాడని, వీళ్ళకంటే ఎక్కువగా మాట్లాడిన అగ్రవర్ణ నాయకులను సస్పెండ్ చేసి నిజాయితీని నిరూపించుకోవాలన్నారు.ఝాన్సీ రెడ్డి తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలని లేనిపక్షంలో మాల మహానాడు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత బహుజన బిడ్డల పక్షాన పోరాడుతామని అన్నారు.ఈ సమావేశంలో మాల మహానాడు మండల అధ్యక్షులు అనపర్తి నగేష్,నాయకులు ఎనమాల అంజయ్య, మగ్గిరి వెంకటేశ్వర్లు, కోడిరెక్కల దినేష్, గందారి యశ్వంత్, ధర్మారపు వెంకన్న, ప్రశాంత్, గందారి రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి





## - డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 17(నిజం న్యూస్)నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలోని లక్నేపల్లి నుండి తిమ్మంపేట, మహ్మదాపురం మీదుగా దుగ్గొండికి వెళ్ళేందుకు, అలాగే గిర్నిబావి నుండి నందిగామ వరకు ఇప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు, నర్సంపేట డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ %-%"ప్రజాపాలన అంటూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామనే ప్రచారం చేసిన ప్రభుత్వం, నేటికి గ్రామాల్లో బస్సు సౌకర్యమే కల్పించలేదు. ఇది దురదృష్టకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడకుండా అన్ని గ్రామాలకు బస్సు సదుపాయం కల్పించాలి. లేకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, %ాదీజ% మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా %ాజ% మోర్చా కన్వీనర్ కునమ్మల్లా పృథ్వీ, శీలం సత్యనారాయణ, కుంభం కోమల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, దుగ్గొండి మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి, కొండపాక మధు తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గుదుర్రు సొసైటీ చైర్మన్‌గా యాళ్లతని బాబు ప్రమాణ స్వీకారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాజులూరు)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 17..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం దుగ్గుదూరు సొసైటీ చైర్మన్ గా యాళ్ల తనిబాబు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి టిడిపి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, నియోజవర్గ జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖరరావు, జనసేన నాయకుడు చిక్కాల దొరబాబు తదితర ప్రముఖులు, గ్రామ పెద్దలు అభినందించారు.అలాగే డైరెక్టర్లుగా దేవు పట్టాభి, మేడిశెట్టి తమ్మారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తని బాబు మాట్లాడుతూ.... రైతుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సొసైటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# జూలై 9 న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

రామగుండం జూలై 17, (నిజం న్యూస్) సింగరేణి లో బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం లో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది.జిడికె 2వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.సింగరేణి లో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ..జూలై 9 న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2.వ ఇంక్లైన్ లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో.. జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం లో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రజా ప్రతినిధులకు కొంతమంది జనరల్ మేనేజర్ లు చపరాసులుగా వ్యవహారిస్తూ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. సింగరేణి కి 36 వేల కోట్ల రూపాయల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెల్లించక పోవడం వల్ల కొత్త గనులు రావడం లేదని,సంస్థ లో యంత్రాలు,పని ముట్లు పాతబడి, చెడిపోయి,కొత్తవి కొనలేని పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు.గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యలపై, సంక్షేమం పై సి అండ్ ఎండి మరియు డైరెక్టర్ ఫా స్థాయి సమావేశాల్లో.. అంగీకరించిన కార్మికుల సమస్యలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మారుపేర్లు,స్వంత ఇంటి పథకం,పెర్క్సు పై ఆదాయపు పన్ను ను సింగరేణి అధికారులకు అమలు చేసినవిధంగా కార్మికుల కు అమలు కోసం,డిస్మిస్ కార్మికుల ను తిరిగి ఉద్యోగాల్లో కి తీసుకునేందుకు కమీటీల పేరు తో కాలయాపన చేయకుండా వెంటనే అమలు కు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.సింగరేణి లో సీనియారిటీ ప్రకారం కార్మికుల కు కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్స్ అలాట్ మెంట్ చేయాలని, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల కు డిప్యూటేషన్లు ఇవ్వాలని,పైరవీకారి విధానం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ ను కాపాడుకునేందుకు ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో..



ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్,నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి,మిట్ట శంకర్,సయ్యద్ సోహేల్,పొన్నాల వెంకటయ్య,కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్,పెద్దెల్లి శంకర్,భక్తి శ్రీనివాస్,ఎల్.రమేశ్, వెంకటేశ్వర్లు,ఏ.వి.ఎస్ ప్రకాష్, బుడిమె సమ్మయ్య,పడాల కనకరాజు,పర్లపెల్లి రామస్వామి,గంగారపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా సాగిన ఈజీయస్ సామాజిక తనిఖీ

తలమడుగు జులై 17( నిజం చెపుతాం ప్రతినిధి): ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమనీకి జిల్లా ట్రైనీ కలెక్టర్ సలోని మరియు డి ఆర్ డి ఏ పీడీ రవీందర్ రాథోడ్ హాజరు అయ్యారు ఉపాధి హామీ పథకంలో అవినీతి జరగకుండా జరిగిన అవినీతిని వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు జరిగిన వివిధ పనులపై బృందాలు తనిఖీలు నిర్వహించారు సామాజిక బృందం వారు గత కొన్ని రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి చేసిన పనులని పరిశీలించి ఆయా గ్రామ లలో గ్రామసభ లు నిర్వహించారు ఉపాది పనుల అమలు తీరుపై ప్రజల అడిగి తెలుసుకున్నారు సభ్యులు తనిఖీ నివేదికలను అధికారులకు చదివి వినిపించారు కొంతమంది పంచాయతీ కార్యదర్శులు, టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఈ సామజిక తనిఖీ దృష్టికి వచ్చింది చేసిన పనులకు గాను సామాజిక తనిఖీ నిర్వహించగా కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు టీఏలు నిర్లక్ష్యం వహిస్తూ రికార్డు మెయింటెనెన్స్ మాస్టర్ రూల్ పేర్లు రాయకపోవడం చిన్న చిన్న పొరపాటు జరగగా ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని అధికారులు వారికీ తెలిపారు పలు గ్రామాల్లో అన్ని రిజిష్టర్‌లను మెయింటన్ చేయడం లేదని తెలిపారు తనిఖీల్లో నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులకు జరిమానాలు ఆదేశించారు రికార్డుల పరంగా పెనాల్టీ రీకవరీకి ఆదేశించారు ఈ కార్యక్రమం లో ఈజీయస్ అదనపు డీఆర్‌డీవో కుటుంబారావ్ ఈజీయస్ అధికారులు ఎంపీడీఓ శేకర్ శంకర్ ఈజీయస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# అరిగోస పడుతున్న సిరు వ్యాపారులు

**- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు,, ఇందిరా సెంటర్ లో నష్టపోయిన షాప్ చిరు వ్యాపారస్తులకు సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో స్థానం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే మురళి నాయక్ గారికి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో వినతి**

మహబూబాబాద్, జులై,17,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్ )వెంటనే స్పందించి ఎమ్మెల్యే మార్కెట్ ను సందర్శించిన స్థానం కల్పించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు నేడు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్లో నష్టపోయిన చిరు వ్యాపారస్తులు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ గారికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఎమ్మెల్యే గారితో చర్చిస్తూ ఇందిరమ్మ ఇండ్లలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అర్హుల అందరికీ ఇబ్బందులు లేకుండా ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని అన్నారు గత బిఆర్ఎస్ పదేళ్లలో పట్టాలు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నివేషణ పత్రాలు అందించి ప్రభుత్వ భూముల్లో టాక్ను కట్టి నివాసం ఉంటున్న ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యేలా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి చూడాలని అన్నారు, జాబితాలో పేర్లు వచ్చి కూడా వివిధ సమస్యలతో అర్హులకు కూడా ఇందిరమ్మ ఇండ్లు వస్తలేవని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గారితో అన్నారు ఇందిరా సెంటర్లో చిరు వ్యాపారస్తులు షాపులను మున్సిపాలిటీ వారే నాడు రిబ్బన్ కట్ చేసి నేడు మున్సిపాలిటీ వారే తొలగించారని ఆ సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ దృష్టికి బి అజయ్ సారధి రెడ్డి తీసుకువచ్చారు ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులు కలిసి వినతి పత్రం అందించారు స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ బి మురళి నాయక్ వెంటనే వెంటనే మార్కెట్ ను సందర్శించి నష్టపోయిన వారందరికీ స్థానం కల్పించి న్యాయం చేస్తామని తెలిపారు ఇందిరామ సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో చర్చించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న కొండమీది రవి మాలోతు రవీందర్ గీసగాని కుమార్ కవిత యాకూబ్ పాషా శ్రీధర్ బోల భద్రయ్య మోరే సత్తెమ్మ ఎండి రహీం ఎండి రఫీ హుస్సేన్ హైమద్ ఎస్ కే యూసుఫ్ పాల్గొన్నారు.



## స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి వినతి పత్రం ఇచ్చిన ఎన్ ఎస్ యు ఐ యువకులు




జడ్చర్ల జులై 17, (నిజం చెపుతాం) జడ్చర్లలోని మాచారం వద్ద ఉన్న మిడ్ ల్యాండ్ స్కూల్ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ అనుమతులలో మిడ్ ల్యాండ్ పాఠశాల గా అనుమతులు పొంది మిడ్ ల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్ (సి బి ఎస్ సి కామ్ (బ్రిడ్జ్ క్యారీ కులం) అనే పేరుతో ప్రచారం చేస్తూ స్థానిక విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు ఇట్టి విషయాని ఎన్ ఎస్ యు ఐ( నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా) ప్రశ్నించగా వెటకార సమాధానం ఇస్తూ పాఠశాల గ్రౌండ్ విషయంలో కూడా మేము సెల్లర్ నే గ్రౌండ్ గా చూపించి అనుమతులు తీసుకున్నాం అని మాట్లాడుతున్నారు కావున ఆ పాఠశాల యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోగలరని మనవి. నేషనల్ హైవే కి పక్కనే ఉంది కనీసం స్కూల్ జోన్ బోర్డ్స్ కూడా లేవు. అని తెలియజేశారు

# హాస్టల్ కు నూతన భవనం నిర్మించాలి

**- హాస్టల్ కు నూతన భవనం నిర్మించాలి**
**- జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్**

మహబూబాబాద్, జులై,17,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్టీ కాలేజ్ హాస్టల్ ను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ బృందం. ఈ హాస్టల్లో నేటి వరకు 90 పైగా అడ్మిషన్లు రావడం జరిగింది. కానీ హాస్టల్ మొత్తం మీద మూడు రూములే ఉండడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. 90 మంది విద్యార్థులు మూడు రూముల్లోనే సర్దుకోవాలంటే ఎలా సర్దుకుంటారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ అన్నారు. కావున జిల్లా ఎస్టి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు స్పందించి వెంటనే నూతన




భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించే విధంగా కాలేజీ హాస్టల్ కి ఎదురుగా ఉన్న సి ఈ హాస్టల్లో కొన్ని గదులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలికంగా సమస్యలను పరిష్కరించుకోవడం కోసం విద్యార్థులకు ఆ రూములను కేటాయించవలసిందిగా కోరుతున్నాం. పూర్తిగా సమస్య పరిష్కారం కావాలంటే అధికారులు కొత్త భవనాన్ని నిర్మించడం కోసం నిధులు మందూరు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇట్టి విషయాన్ని అధికారులు ఇలానే నిర్లక్ష్యం చేస్తే రానున్న రోజుల్లో విద్యార్థులందరినీ ఏకం చేసి కొత్త భవనం ఏర్పాటు చేయాలని నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. హాస్టల్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను కూడా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని పుట్పాదనలు జరగకుండా తగు చర్యలు సూచనలు అందించాలని సాయంత్రం పూట విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రంలో అరుణ్, సాయి, చందు, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయకుల స్వామి ఉత్సవాల కోసం ఓపెన్ టెండర్ విజయవంతం

జడ్చర్ల జూలై 17, (నిజం చెపుతాం)శ్రావణ మాసంలో నిర్వహించబోతున్న శ్రీ రంగనాయకుల స్వామి ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ టెండర్ కార్యక్రమం పాత బజార్ హనుమాన్ దవాలయంలోవిజయవంతంగా ముగిసింది. ఈ టెండర్ లో లడ్డు %డ% పులిహోర టెండర్ ₹80,000 కు ఏడ్ల శ్రీనివాస్ గౌడ్ పొందారు.టెంకాయలు థై బజార్ టెండర్ ₹51,000 కు శ్రీ కట్ట మురళి ముదిరాజ్ దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు కాల్వ రాంరెడ్డి (అధ్యక్షులు)పి. మురళి (మాజీ ఏఎంసి చైర్మన్)ఉమాశంకర్ గౌడ్ (కౌన్సిలర్) జైపాల్ రెడ్డి, సత్యం( వార్త ), ఎడ్ల రవి గౌడ్, వెంకటేష్, అంజిబాబు, వార్ల అనిత, కాల్వ రాధిక,విజయ్, విట్టల సంతోష్,ఇతర పట్టణ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం భక్తుల సహకారంతో, పారదర్శకంగా, శాంతియుతంగా జరిగి విజయవంతమైంది.



# ఆర్ జీ.1 సి ఎస్ పి లో.. సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..స్వీట్ల పంపిణీ..





రామగుండం జూలై 17, (నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఇవ్వడంతో గురువారం రోజున,ఆర్ జి -1 సి ఎస్ పి లో..సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫిట్ సెక్రటరీ మెరుగు విక్రమ్ స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిహెచ్ పి హెచ్ ఓ డి పైడిశ్వర్ పాల్గొన్నారు. అనంతరం పైడిశ్వర్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ని గవర్నర్ ఆమోదానికి పంపినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన సిహెచ్పి అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్,బీసీ ఎంప్లాయిస్ అసోసియేషను జనరల్ సెక్రటరీ దేవచారి,సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీట్ల చంద్రమౌళి,లైజనింగ్ ఆఫీసరు పెరమండ్లశ్రీనివాస్,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి,కత్రోజు మోహన్,డివిజన్ కమిటీ నాయకులు మంద రమేష్, చిందంశ్రీనివాస్,ఓసిపి 5 బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫిట్ సెక్రటరీ జనగామ శ్రీనివాస్,బీసీ నాయకులు బేబీ శ్రీనివాస్ మరియు సిహెచ్ పి ఆఫీస్ స్టాఫ్ సూపర్వైజర్లు,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ,అన్ని యూనియన్ నాయకులు, అధిక సంఖ్యలో బీసీ నాయకులు మరియు కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారుఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా విజయవంతం చేసిన,ప్రతి ఒక్కరికి పేరు పేరు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- కాంగ్రెస్ కార్యకర్తల కమీషన్ల కొరకే ఐరన్ బ్రిడ్జి నిర్మాణం, లక్షల రూపాయలు నీటి పాలు.**
**- మేడారం జాతర వరకు రవాణా సౌకర్యం మెరుగుపర్చాలి.**
**- బిఆర్ఎస్ డిమాండ్.**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 17(నిజం చెపుతాం) ఏటూరునాగారం మండలం లోని దొడ్ల, కొండాయి, మల్యాల గ్రామాల మధ్య జంపన్న వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ డిమాండ్ చేసింది. బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు దొడ్ల, కొండాయి గ్రామాల మధ్య జంపన్న వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తల కమీషన్ల కొరకు ఐరన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి లక్షల రూపాయల నీటి పాలు చేశారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి 18 నెలలు కావస్తున్న పనుల్లో పురోగతి లేదని నత్త నడకన పనులు కొన సాగుతున్నాయని అన్నారు. గతంలో బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే పిల్లర్లు కుంగిపోయి బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత బ్రిడ్జి నిర్మాణ సమయంలో ఈనాటి మంత్రి సీతక్క ఎమ్మెల్యేగా కొనసాగరాని అయినా నిర్మాణ పనులపై దృష్టి సారించలేదని, కనీసం ఇప్పుడైనా మంత్రి సీతక్క దృష్టి సారించి నిర్మాణ పనులను వేగవంతంగా, మరియు నాణ్యత ప్రమాణాలతో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు అధికారులు హడావుడి చేయడం తప్ప తర్వాత రవాణా సౌకర్యంపై దృష్టి సారించకపోవడంతో మల్యాల, కొండాయి, ఐలాపూర్ గ్రామాల ప్రజల బాధలు వర్ణనాతీతం అని అన్నారు. 2026జనవరిలో జరిగే మేడారం మహా జాతర వరకు శాశ్వతంగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, కాళ్ళ రామకృష్ణ, గండేపల్లి నర్సయ్య, మందపల్లి చంద్రం, షాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదరి రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, వావిలాల ముత్తయ్య, చిప్ప నాగరాజు, పర్వతాల ఎల్లయ్య, బాసాని శేఖర్, వావిలాల కిషోర్, బాస శరత్, కట్కూరి రాఖి, వావిలాల నర్సింగరావు, మందపల్లి సాగర్, కావేరి అంజన్ రావు, మరియు కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వాహనాల వేలం ప్రభుత్వం నకు తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల ఆదాయం



గూడూరు ప్రతినిధి జులై 17 నిజం చెబుతాం గూడూరు మండలం లో ప్రొహిబిషన్ %d% ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, శ్రీ బి కిరణ్ గారి ఆధ్వర్యంలో వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా 8,28,700 దీనికిగాను జిఎస్టి రూపంలో 1,43,928 మొత్తంగా 9,72,628 ప్రభుత్వానికి రాబడి రావడం జరిగింది. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావు పెట్, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన సుమారు 70 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్రిక మిత్రులకు మరియు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, శ్రీ బి కిరణ్, గూడూరు సిఐ ఎన్. బిక్షపతి ఎస్సై రాజేశ్వరి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ యువసేన స్వంచ్ఛద సేవా ఆధ్వర్యంలో యాక్సిడెంట్ అయిన వట్టం కొండల్ కు నిధి సేకరణ.



గార్ల, జూలై 17, నిజం న్యూస్: – గార్ల మండలంలో గల శేరిపురం గ్రామానికి చెందిన వట్టం,కొండల్ అనే యువకుడికి గత మూడు రోజుల క్రితం ఇల్లందు నుండి గార్ల కు ద్విచక్ర వాహనం పై వస్తుంటే యాక్సిడెంట్ జరిగింది.ప్రస్తుతం హైదరాబాద్ లో గల ఉస్మానియా హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నారుప్రస్తుతం వట్టం కొండల్ కోమాలో ఉన్నారు. ఈ బాబు తల్లి తండ్రులు కడు నిరుపేదలు, రోజు గార్ల కు వచ్చిసుతారిపని చేసుకుని జీవనం కొనసాగిస్తుంటారు. కొండల్ వైద్యం కోసం లక్షలోఖర్చు అవుతున్నాయని హాస్పిటల్ వారు తెలియపరిచినందుకు ఈ విషయం తెలుసుకున్న గార్ల గణేష్ యువసేన స్వంచ్ఛద సేవా నిధిపరోపకార ఉద్యమ నిధి నుంచి అర్థిక సహాయం శేరిపురం మాజీ సర్పంచ్ జిగటి,వేంకన్న కూ అందించినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో కమల్ కుమార్ అగ్రవాల్ కొదుమూరి రాకేష్ కూసుకుంట్ల ఉపేందర్ రెడ్డి తాళ్లపల్లి రోహిత్ హరిష్ , వంశీ మరియు కట్టా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు



జడ్చర్ల జులై 17, (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం ఎసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మహబూబ్నగర్ ఎసీబీ డిఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక బృందం రంగంలో దిగి తనిఖీలు చేపట్టారు. మహబూబ్ నగర్ ఎసీబీ డిఎస్పీ బాలకృష్ణ మాట్లాడుతూ.. జడ్చర్ల రిజిస్టర్ కార్యాలయంలో ఏవైనా అవకతవకలు జరుగుతున్నాయా అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులకు ఉచితంగా ఇసుక.

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) జులై17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా లోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులు ఉచిత ఇసుక కోసం సంబంధిత పంచాయితి సెక్రటరీల ద్వారా ఎం పి డి ఓ కార్యాలయంలో బుక్ చేసుకోవాలని, ఒక ఇంటి నిర్మాణం కోసం 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉచితంగా పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇసుక తోలకాలకు సంబంధించి కొంత మంది ట్రాక్టర్ల యజమానులు రిజిస్ట్రేషన్ ను చేసుకున్నారని, వాళ్ల ద్వారా లేదా స్వంత ట్రాక్టర్ ద్వారా ఇసుక తొలకాలు జరపాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వ్యక్తుల ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తే వాహనాన్ని సీజ్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# తపాలా సేవల్లో ఐటి 2.0

**- ప్రజలలు మెరుగైన సేవలు అందించటమే తపాలా శాఖ లక్ష్యం.**
**- ములుగు ఇన్స్పెక్టర్ దయానంద్‌లి**



ఏటూరునాగారం(ములుగు) జులై17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈ నెల 22 నుంచి ములుగు జిల్లా లో అన్ని తపాలా కార్యాలయాల్లో 2.0 సాంకేతికతనుఅందుబాటులోకి తెనున్నట్టు ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ తెలియచేసారు. ములుగు జిల్లా లోని 6 సబ్ ఆఫీసుల్లో , 85 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసిల్లో, ఈ కొత్త సాంకేతికను 22 నుండి అమలు చెయ్యమున్నామని పేర్కొన్నారు. జులై 18, 19 తేదీల్లో తయారీ పనులు కొనసాగుతాయి అని, జులై 21 వరకు లావాదేవీలు జరగవు అని తెలియచేసారు. ఆ తర్వాత గ్రామ ప్రజలలు మరింత మెరుగైన సేవలు అందిస్తాం అని తెలియచేసారు.

## జీడికే ఓసిపి 5 లో.. మొక్కలు నాటిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం జులై 17, (నిజం చెపుతా%శీ%) వన మహోత్సవంలో భాగంగా..జీడీకే ఓసిపి 5 ఆవరణలోని,డంపుయార్డ్ పై రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ ఆర్జీ.వన్ జీఎం లలిత్ కుమార్ తో కలిసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వనమహోత్సవంలో భాగంగా,గురువారం రోజున డంపింగ్ యార్డ్ పై సింగరేణి ఆధ్వర్యంలో..వేయి మొక్కలు నాటడం జరిగిందని ఈ ప్రాంతాన్ని రాబోయే రోజుల్లో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో..ఆర్జీ.వన్ జీఎం లలిత్ కుమార్,అధికారులు ఆంజనేయ ప్రసాద్,భానోత్ కర్ణ,రవీందర్ రెడ్డి,డి.రమేష్, పొనుగోటి శ్రీనివాస్, పెరుమాళ్ళ శ్రీనివాస్, హనుమంతరావు, వీరారెడ్డి,గుర్తింపు సంఘం నాయకులు,మాదన మహేష్,గుర్రం ప్రభుదాస్,నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి,పెద్దల్లి ప్రకాష్,పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తోపాటు,అధికారులు, సూపర్వైజర్లు,కార్మికులు కాంట్రాక్టు కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయడమే నా.. లక్ష్యం ఎమ్మెల్యే



రామగుండం జూలై 17, (నిజం న్యూస్) ఎన్నికల ముందు ఇచ్చిన మాట 48 లక్షలతో 26 మీటర్ల బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నాం ఎమ్మెల్యే.తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం నియోజకవర్గం ను అభివృద్ధిలో ముందు స్థానంలో పెట్టి చూపిస్తాం.గోదావరిఖని 39 డివిజన్ శివాజీ నగర్ వెజిటేబుల్ మార్కెట్ దగ్గర ఎల్ఆర్ఎస్ నిధుల నుండి 48 లక్షలతో 26 మీటర్ల నూతన బ్రిడ్జి పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేసిన ఎమ్మెల్యే.శాసనసభ్యులు మాట్లాడుతూ...గత 50 సంవత్సరాల నుండి జరగని అభివృద్ధి సంవత్సరం నర,కాలములో.. పూర్తిస్థాయిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క,ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో..అభివృద్ధి జరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేద కుటుంబాలకు బడుగు,బలహీన వర్గాలకు అందే విధంగా,రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. ప్రతి ఒక్కరు కూడా రామగుండం నియోజకవర్గం జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి,తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం నియోజకవర్గం మొట్టమొదటి స్థానంలో ఉండే విధంగా చేస్తూ ముందుకు వెళుతున్నఈ కార్యక్రమంలో.. సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## సేవా తరుణి ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ



తొర్రూరు జూలై17 (నిజం చెప్పుతాం) లయన్స్ క్లబ్ సేవా తరుణి ఆధ్వర్యంలో లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి-వెంకట్ రెడ్డి ల ఆర్థిక సహకారంతో గురువారం పట్టణంలో హమాలీలకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ అవసరార్థులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ సేవా తరుణి ఉద్దేశమన్నారు. హమాలీల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారు నిరంతరం పనిచేయడం ద్వారానే కుటుంబాలను పోషిస్తున్నారని, వారు వినియోగదారులు, వ్యాపారస్తులకు నిరంతరం ఉపయోగపడుతున్నారని, వర్షాకాలంలో తడిచి ఇబ్బందులు పడకుండా పనులు ఆగకుండా ఉండేందుకు హమాలీలకు గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజి ప్రసాద్ రెడ్డి, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇస్తున్న..

**- కంటి ఆపరేషన్ లు ఉచితంగా చేపిస్తున్న.సాయి బాబా ఆలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ కు అభినందనలు...**



ఏటూరునాగారం(ములుగు)జులై 17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్,నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇస్తున్న సాయిబాబా టెంపుల్లో గురువారం సందర్శించడం జరిగింది. వారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న నిరుద్యోగ మహిళలకు,కుట్టు మిషన్లు ట్రైనింగ్ఇవ్వడంసంతోషకరమైన వార్త అన్నారు. అదేవిధంగా పేద ప్రజలకు సాయిబాబా టెంపుల్,హైదరాబాద్ వారి శంకర ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ,కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చెపియ్యేడం, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు రవి ఈసందర్భంగాతెలియజేశారు. ఇట్టి కార్యక్రమం సందర్భంగా స్థానిక ఆర్ ఎం పి డాక్టర్ నాగేశ్వరరావు అల్లుడు జన్మదిన సందర్భంగా విచ్చేసిన వారికి భోజనంపెట్టించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాను ప్రకాష్ శర్మ, వంగూరి శారదా నాగేశ్వరరావు దంపతులు,కమిటీ సభ్యులు డాక్టర్ ల బృందం. తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో రెడ్ కలర్స్ డే వేడుకలు



తొర్రూరు జూలై17 (నిజం చెప్పుతాం) తొర్రూరు సెక్టార్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎరుకల కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో గురువారం రెడ్ కలర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు, పిల్లల తల్లులు చేతులకు గోరింటాకులు పెట్టుకుని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు పిల్లలకు సకాలంలో అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టిక ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి, టీచర్లు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.